మనం హైదరాబాద్
ఆదివారం | 31 | డిసెంబరు | 2017 | పేజీలు : 16

జ్ఞాపకాలు 2017 YEAR ROUNDUP

2017లో..

అద్భుత ప్రగతి..

జీహెచ్ఎంసీకి సూపర్ ఇయర్..




స్వచ్ఛ సర్వేక్షణ్ పరీక్ష ఐఏస్ పరీక్ష కంటే కూడా కఠినంగా ఉంటుంది. అటువంటి పరీక్షలో 2017లో దేశంలోని మెట్రో నగరాల్లో జీహెచ్ఎంసీ మొదటి ర్యాంకు సాధించింది. అయినా అంత సంతోషంగా లేదు. ఎందుకంటే అంతర్జాతీయ స్థాయి నగరాల స్థాయిలో మన నగరాన్ని ముందుంచాలి. మనం ముందుండాలి. ఏదైనా ఒక్కరోజులో అద్భుతాలు జరగవు ''రోమ్ వాస్ నాట్ బిల్ట్ ఇన్ ఏ డే''.. విశ్వ నగరంగా రూపొందించడానికి అందరం కష్టపడదాం. పోయిన జనవరిలో ''కుటుంబంగా కలిసుందాం చెత్తను విడగొడదాం'' అనే స్లోగన్‌తో ప్రారంభించాం. విజయం సాధించాం. ఆ లక్ష్యంతోనే వచ్చే సంవత్సరంలో పనిచేద్దాం.

– డా.బి.జనార్దన్‌రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్

- స్వచ్ఛ సర్వేక్షణ్‌లో దేశంలోనే ఫస్ట్
- ఈజ్ ఆఫ్‌డూయింగ్‌లోనూ..
- అదే వేగంతో 2018 లోనూ కొనసాగిద్దాం
- నగరమేయర్ బొంతు రామ్మోహన్
- సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల విజన్‌తోనే ఈ సక్సెస్ సాధ్యం
- జనవరి, ఫిబ్రవరిలో మరిన్ని కార్యక్రమాలు
- కమిషనర్ డా.బి.జనార్దన్‌రెడ్డి

వివరాలు సెంటర్‌స్ప్రెడ్‌లో..



2017లో అన్ని ప్రభుత్వ పథకాలను జీహెచ్ఎంసీ నగరంలో ఎంతో విజయవంతం చేసింది. సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా హరితహారాన్ని కూడా ఎంతో విజయవంతం చేశాం. రాబోయే సంవత్సరంలో కూడా మరింత నూతన విధానాలతో ముందుకుపోదాం. హైదరాబాద్ రోడ్ల మీద నగర ప్రజలకు అనుమానాలు అవసరం లేదు. రోడ్ల వ్యవస్థను పకడ్బంధీగా నిర్వహించడానికి జీహెచ్ఎంసీకి రాష్ట్ర ప్రభుత్వం కూడా వెన్నుదన్నుగా ఉంటామని తెలిపింది. కొత్త సంవత్సరంలో ప్రధాన రహదారులన్నింటిని కూడా అభివృద్ధి చేస్తాం.

– బొంతు రామ్మోహన్, నగర మేయర్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 30(మనం న్యూస్): 2017లో జీహెచ్ఎంసీ శాస్త్ర, సాంకేతిక రంగాలను పూర్తిస్థాయిలో వినియోగించడం ద్వారా సంస్థాగతంగా సర్వీసులను అందజేయడంలో మెరుగవడంతో పాటు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానం పొందడానికి కీలక పాత్ర వహించిందని నగరమేయర్ బొంతు రామ్మోహన్ అన్నారు. శనివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కమిషనర్ డా. బి.జనార్దన్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, అధికారులతో కలిసి ఆయన మాట్లాడారు. హైదరాబాద్ అభివృద్ధి 2017 సంవత్సరంలో అద్భుతంగా జరిగిందని మేయర్ వివరించారు. రాబోయే నూతన సంవత్సరంలో ఇంకా అద్భుత ప్రగతి సాధించేందుకు కృషి చేస్తామన్నారు. టౌన్‌ప్లానింగ్‌లో మొత్తం ఆన్‌లైన్ సర్వీసుల ప్రారంభం, మొత్తం 22వేల మందికి ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ హాజరు విధానం అమలు, ప్రపంచంలోనే అతిపెద్దదిగా 2.60 లక్షల వీధిదీపాలను ఎల్ఈడీగీ మార్చే ప్రక్రియ, దేశంలో మరెక్కడా లేనివిధంగా లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాల ప్రక్రియ పురోగతి, స్వచ్ఛ సర్వేక్షణ్ -2017లో హైదరాబాద్ నగరం మెట్రో నగరాల్లో అగ్రస్థానం పొందడం, వివిధ రంగాల్లో ఎన్నో అవార్డులు, గుర్తింపులు లభించడంతో పాటు దాదాపు 200కుపైగా రెగ్యులర్ యువ ఇంజినీర్లు రావడం, ఏరియా సభలు, వార్డు కమిటీల సభ్యుల నియామకంలో క్షేత్రస్థాయిలో మరింత పటిష్టమైన ప్రజాప్రతినిధుల నెట్‌వర్క్ విస్తరించడం ఇలా ఎన్నో రంగాల్లో జీహెచ్ఎంసీ అభివృద్ధి పరంగా పురోగతిలో పయనించిందని కమిషనర్ జనార్దన్‌రెడ్డి వివరించారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, నగర మేయర్ బొంతు రామ్మోహన్ మార్గదర్శకత్వంలో కమిషనర్ డా.బి జనార్దన్‌రెడ్డి నేతృత్వంలోని అధికారుల బృందం ఈ లక్ష్య సాధనలో నిరంతరం కృషి చేశారని అద్భుత ప్రగతి సాధించామని డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ తెలిపారు.

సిల్క్ వస్తు ఉత్పత్తుల మేళా భళా..!

హైదరాబాద్ సిటీ: గ్రామీణ హస్తకళా వికాస్ సమితి ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్యసాయి నిగమాగంలో ఏర్పాటు చేసిన 'నేషనల్ సిల్క్ ఎక్స్‌పో 2017' టాలీవుడ్ వర్ధమాన నటి బ్రియాణా గుబే ప్రారంభించారు. ఒకే వేదికలో వేలాది రకం సిల్క్ వస్త్ర ఉత్పత్తులను నగర మగువల కోసం అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని ఆమె అన్నారు.





వైభవంగా మహాపడిపూజ

హైదరాబాద్, డిసెంబర్30 (మనంన్యూస్) : జనవరి మాసం ప్రారంభం కానుండటంతో అయ్యప్పలు శబరియాత్ర సమిపిస్తుండగా ఒక్కసారిగా లక్షలాది మంది స్వాములు వారి స్వగృహాలలో మహాపడి పూజలు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా పుసై ప్రహాల్లదరావు బిల్డర్స్(పి.పి.ఆర్) తన ముప్పవ మహాపడి పూజ సందర్భంగా సైదాబాద్‌లోని తన నివాసంలో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజకార్యక్రమంలో అయ్యప్పస్వామి పాటలు సమీప ప్రాంతాల్లో మారుమ్రొగాయి. అయ్యప్ప పల్లకి సేవతో స్వామిని దర్శించినవారు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. కన్నే స్వామిపాటతో స్వామిశరణం అయ్యప్ప శరణం శరణం భవభయ హారణం అంటు అలపించిన పాట తన్మయత్మనికి గురిచెసింది. పదునెట్టాంపడి అహతి అనంతరం స్వాములకు భక్తులకు పంచభక్ష పరవాణాలు అందించి కానుకలతో పూజించారు.

కుత్బుల్లాపూర్ అభివృద్ధికి రూ.56 కోట్లు మంజూరు



కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్

పేట్‌బషీరాబాద్, డిసెంబర్ 30, మనం న్యూస్ : నియోజకవర్గ అభివృద్ధిలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారం మరిచి పోలేనిదని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద పేర్కొన్నారు. శనివా రం విడుదల చేసిన ఒక ప్రకటనలో మన నగరం కార్యక్రమంలో భాగంగా ప్రజలనుండి అందిన సమస్యల పరిష్కా రానికి, అభివృద్ధికి మంత్రి కేటీఆ ర్ చొరవ తీసుకుంటున్నారని తెలి పారు. మంత్రి సహకారంతో జిహెచ్ఎంసికి రూ.45 కోట్లు, కుత్బు ల్లాపూర్ విద్యుత్ శాఖకు రూ. 11 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధిని ప్రణాళికాబద్ధంగా చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో సమస్యలు లేకుండా కృషి చేస్తానన్నారు. ముఖ్య మంత్రి కెసీఆర్, మంత్రి కేటీఆర్ సహకా రం తో నియోజక వర్గాన్ని ఆదర్శ వంతంగా తయారు చేస్తానన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అడిగిన వెంట నే నిధులు కేటాయిం చినందుకు వారికి ఎమ్మెల్యే వివేక్ ప్రత్యేకంగా ధన్య వాదాలు తెలిపారు.

కేసీఆర్ ఆదరణ మర్చిపోలేనిది

కూకట్‌పల్లి, డిసెంబర్ 30, మనం న్యూస్ : తెలంగాణలోని వికలాంగుల పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ చూపుతున్న ఆదరణ మర్చిపోలేనిదని తెలంగాణ వికలాంగుల సంఘం అధ్యక్షులు, ప్రభుత్వ ఉత్తమ సంఘసేవ అవార్డు గ్రహీత నాగిళ్ల రాజిరెడ్డి పేర్కొన్నారు. వికలాంగులను పెళ్లి చేసుకున్నవారికి ఇచ్చే ప్రొత్సాహక నగదును రూ. 55 వేల నుండి లక్షకు పెంచడం హర్షణీయ మన్నారు. వికలాంగులకు ఉద్యోగాలు ఇవ్వడానికి ప్రత్యేకంగా జీవోను తీసుకువచ్చిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. తెలంగాణలోని 5 లక్షల మంది వికలాంగులకు 1500 రూపాయలు ఫించన్‌గా ఇవ్వటం అభినందనీయమన్నారు. వికలాంగుల కోసం శంషాబాద్ మండలం మామిడిపల్లిలో ఐటి పార్కు ఏర్పాటుకు 10 ఎకరాల స్థలాన్ని కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

గ్రేటర్ యువజన జీఎస్ నియామకం



కూకట్‌పల్లి, డిసెంబర్ 30, మనం న్యూస్ : జాతీయ మాలల ఐక్యవేదిక గ్రేటర్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా కూకట్‌పల్లి దయార్‌గూడకు చెందిన మేకల రమేష్ నియమితుల య్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో జాతీయ మాలల ఐక్యవేదిక అధ్యక్షులు బాలనందం నియమాకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా పదవి చేపట్టిన రమేష్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు నమ్మకాన్ని వమ్ముచేయకుండా మాలల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 30, మనం న్యూస్ : పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ అని రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన చెక్కులను లబ్దిదారులకు శనివారం తన కార్యాలయంలో ఆయన అందజేశారు. అనంతరం మాట్లాడుతూ నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడానికి సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు కొండంత అండగా నిలుస్తూ వారి ఆరోగ్యానికి సీఎం కెసిఆర్ చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ బొంగునూరి ప్రభాకర్‌రెడ్డి, బాచుపల్లి సర్పంచ్ ఆగం పాండు, బహదూర్‌పల్లి సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు నాగరాజుయాదవ్, కృష్ణయాదవ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకి అభినందనలు

రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తన పదవిని చేపట్టి రెండేళ్లు



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్సీ రాజు

పూర్తి చేసుకున్న సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, రావుల శేషగిరి, మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్‌రెడ్డి పలువురు టిఆర్ఎస్ నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

నేడు ఎక్సైజ్ అధికారుల కట్టుదిట్టమైన చర్యలు



సమావేశంలో పాల్గొన్న ఎక్సైజ్ అధికారులు

కూకట్‌పల్లి, డిసెంబర్ 30, మనం న్యూస్ : నూతన సంవత్సరపు వేడుకలను దృష్టిలో ఉంచుకుని ఎక్సైజ్‌శాఖ మేడ్చల్ జిల్లా అధికారి గణేష్ జిల్లా యూనిట్ అధికారులతో బాలానగర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలను వివరించినట్లు పేర్కొన్నారు. 21 సంవత్సరాల కన్న తక్కువ వయస్సు కలిగిన వారికి మద్యం విక్రయించకుండా చూడాలన్నారు. రాత్రి 1 గంట వరకు మాత్రమే అనుమతి ఉందన్నారు. ఈ వేడుకల్లో ఎవరైనా డ్రగ్స్ వాడినట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తెలిపారు. యూనిట్‌లో ఓ అధికారికి డ్రగ్స్ రసాయన పరీక్షలు చేసే కిట్స్‌ను సరఫరా చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. బాలానగర్ స్టేషన్ పరిధిలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరిగినా 9440902317, 9440901322 నెంబర్లకు ఫోన్ చేయాల్సిందిగా అధికారులు సూచించారు.

అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం : సీపీఎం

తుర్కయంజాల్ డిసెంబరు 30, మనం న్యూస్: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శి భూపాల్ అన్నారు. శనివారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తుర్కయంజాల్‌లోని రొక్కం సత్తిరెడ్డి గార్డెన్స్‌లో సీపీఎం మండల ప్రథమ మహాసభలను నిర్వహించారు. ఈ సభలకు ముఖ్య అతిథిగా హాజరైన భూపాల్ మాట్లాడుతూ నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ధరలను తగ్గించడంతో పాటు నల్లధనాన్ని బయటకు తీసి ప్రతి పేదవాడి ఖాతాలో రూ.10 లక్షలు జమ చేస్తానని, మేకిన్ ఇండియా పేరుతో నూతన పరిశ్రమలు తెచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తానని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన తరువాత వాగ్దానాలను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ప్రధానంగా బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో కులం, మతం, ప్రాంతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి మతోన్మాద రాజకీయం చేస్తోందని, గోరక్షక్ దళాల పేరుతో దళితులు, మైనార్టీలపై దాడులు విపరీతంగా పెరిగాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన తొలగి ప్రజారాజ్యం స్థాపించడానికి బహుజన ప్రజాతంత్ర లెఫ్ట్ ఫ్రంట్‌ను చేస్తున్నామని తెలిపారు. పార్టీ శ్రేణులు



మహాసభలలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి భూపాల్

క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యల సాధనకు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు పి.యాదయ్య, బి.సామ్యేల్, మండల కార్యదర్శి ఇ.నర్సింహ్మా, నాయకులు డి.కిషన్, మహేష్, అరుణ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, శంకరయ్య, శారద తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికులకు ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలి



విలేకరులతో మాట్లాడుతున్న అమ్మిక రంగయ్య గౌడ్

హిమాయత్‌నగర్,డిసెంబర్30,మనం న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా 6లక్షలకు పైగా జనాభ కలిగి ఉన్న మాజీ సైనికోద్యోగుల్లో విద్యావంతుడైన ఒక సిపాయికి ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించి గుర్తింపును కల్పించాలని తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అమ్మిక రంగయ్య గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం బషీర్‌బాగ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 6లక్షలకు పైగా జనాభా కలిగి ఉన్న మాజీ సైనికులకు ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా పనిచేస్తుందని అన్నారు. అదేవిధంగా మాజీ సైనికుల కష్టాలను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించే విధంగా తగు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ సైనిక కుటుంబాల మెరుగైన జీవనం కోసం ప్రభుత్వం కృషిచేయాలన్నారు. మాజీ సైనిక కుటుంబాలతో ప్రగతి భవన్‌లో ఒక సమావేశం ఏర్పాటు చేసి వారి కష్ట నష్టాల గురించి చర్చించాలని ఆయన కోరారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం పోరాడిన మాజీ సైనికులకు తెలంగాణ ప్రభుత్వం తగినన గరుర్తింపు కల్పించాలని కోరారు.

కాలానుగుణంగా బీసీలు మారాలి : ఆర్.క్రిష్ణయ్య

భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్. కృష్ణయ్య

చంపాపేట్, డిసెంబర్ 30 , మనం న్యూస్ : చంపాపేట్ డివిజన్ పరిధిలోని చంపాపేట్ హోలియా దాసరి బస్తి లో చంపాపేట్ హోలియా దాసరి సంక్షేమ సంఘము అధ్యక్షులు ఆనగొంది జంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన చంపాపేట్ హోలియా దాసరి సంక్షేమ సంఘము నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎల్.బి.నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య ,స్థానిక చంపాపేట్ డివిజ న్ కార్పొరేటర్ సామ రమ ణారెడ్డి హాజరయ్యా రు. ఈ సందర్భంగా నూ తన కార్యవర్గం సభ్యులు ప్ర మాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ఆ ర్. కృష్ణయ్య మాట్లాడు తూ బడుగు బలహీన వర్గాల బి.సి. , ఎస్.సి.,ఎస్.టి., వెనుకబ డిన వర్గాల ప్ర జలు నేటి మార్పులకు దీ టుగా ఆధు నికత చెందా లని పిలుపునిచ్చారు. మా రుతున్న సమాజానికి అ నుగుణంగా అభివృద్ధి దిశ గా వెళ్లాలని అన్నారు. హోలి యా దాసరి కులస్తుల అభ్యున్నతికి అన్ని విధా లుగా పాటు పడుతానని , అభ్యున్నతికి కృషి చేస్తా నని అన్నారు. బి.సి. ఎస్.సి.,ఎస్.టి వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలని గతంలో మిలి టెంట్ పోరాటం చేశాము. అప్పటి నుంచే బి.సి. , ఎస్.సి. ,ఎస్.టి వర్గాల కులాలు చదువుకోవడం ప్రారంభిం చారని గుర్తు చేశారు. తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్టాలలో బి.సి ,బి.సి. , ఎస్.సి.,ఎస్.టి కులస్తులకు 6 వేల హాస్టల్స్ ఉన్నాయని , అలాగే 1050 రెసిడెన్షియల్ ఏర్పాటు చేశారని తెలిపారు. బి.సి. , ఎస్.సి. , ఎస్.టి కులస్తుల విద్యార్థులు 12 లక్షల మంది మూడో తరగతి నుంచి పి.జి. వరకు చదువుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే రుణాలతో స్వయం ఉపాధి రంగాలలో అభివృద్ధి చెందాలని అన్నారు. కార్పొరేటర్ సామ రమణా రెడ్డి మాట్లాడుతూ హోలియా దాసరి కులస్తులకు సంక్షేమ సంఘము భవనానికి కృషి చేస్తానని , అందుకు నిధులు కూడా కేటాయిస్తానని అన్నారు. అనంతరం హోలియా దాసరి సంక్షేమ సంఘము ప్రతినిదులు ఎమ్మెల్యే , కార్పొరేటర్లను ఘనంగా సన్మానించారు. జ్ఞపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస రావు , ఐ.ఎస్. సదన్ డివిజన్ కార్పొరేటర్ సామ స్వప్న సుందర్ రెడ్డి , నాయకులూ జిట్టా సురేందర్ రెడ్డి , హోలియా దాసరి సంఘము వ్యవస్థాపకలు జి. దాసు , బి.నర్సింహా ,యాదగిరి , హోలియా దాసరి సంఘము తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

వనస్థలిపురంలో...బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ వైదేహినగర్ కాలనీలో అసంపూర్తిగా మిగిలి ఉన్న సీనియర్ సిటీజెన్ భవన నిర్మాణంకు స్థానిక శాసన సభ్యులు ఆర్. కృష్ణయ్య గారి ఏసీడీపీ నిధులు రూ. 9 లక్షలతో శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ టీఆర్ఎస్ ఇంచార్జి ముద్దగోని రామ్మోహ న్‌గౌడ్, బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ లక్ష్మిప్రసన్న ,మహబూబ్‌అలీ, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాగార్జున మోడల్‌స్కూల్ 23 వార్షికోత్సవం

వనస్థలిపురం, డిసెంబర్ 30, మనం న్యూస్: హస్తినాపురం సెంట్రల్ కాలనీలోని నాగార్జున మాంటిసోరి మోడల్ స్కూల్ 23 వార్షికోత్సవాన్ని శనివారం బీడిరెడ్డి గార్డెన్ ఫంక్షన్‌హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన రాణి రుద్రమాదేవి నృత్యరూపకం, మోహిని ఆటకం, బాహుబలి, శివతాండవం , చంద్రముఖి, నవదుర్గల రూపాలతో అమ్మోరు వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం గత సంవత్సరం 10వ తరగతి పరీక్షలో జీపీఏ 10 పాంయిట్ల్ సాధించిన నలుగురి విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 5 వేలు బహుమతిగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా నాగార్జున విద్యాసంస్థల చైర్మెన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి, జి. రజినీ, పాఠశాల ప్రిన్సిపల్ ఏ. పద్మావతి, ఇంచార్జిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



పదోవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న చైర్మెన్

కార్మికులను ఆదుకోవాలి : కార్పొరేటర్‌కు వినతి



కార్పొరేటర్‌కు వినతి పత్రం అందచేస్తున్న కార్మికులు

ఎల్బీనగర్, డిసెంబర్ 30, మనంన్యూస్: లింగోజిగూడ డివిజన్ పరిధిలోని మైత్రినగర్, డాక్టర్స్ కాలనీకి చెందిన కార్మికులు గత 20, 25 సంవత్సరాలుగా బైకింగ్ బిస్కట్ కంపనీ యూనిట్-2 లో పనిచేస్తున్నారు. ఇటీ వలే ఆ కంపెనీ అగ్నిప్రమాదంలో కాలిపోయింది. కంపనీ కాలిపోయిన తరువాత ఉపాధి లేక రోడ్డున పడ్డామని, ఈ విషయాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేదని మాకు ఎలాగైనా న్యాయ ం జరిగేలా చూడాలని శనివారం స్థానిక కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస రావుకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు కార్మికుల శ్రేయస్సు కోరుకుంటుందని తెలిపారు. యాజమాన్యంతో మాట్లాడి కార్మికులకు తప్పకుండా న్యాయం జరిగేలా చూసామని హామి ఇచ్చారు. ఈ కార్య క్రమంలో జూపల్లి ప్రవీన్‌కుమార్, ఆనం ద్ కుమార్, ఆయన్న, కె.మధు, చెన్నారెడ్డి, మధుకర్, పార్వతి, పద్మ, లక్ష్మి, వాణి, పాష తదితరులు పాల్గొన్నారు.

సిఫారసులు ఉపసంహరించుకోవాలి

వనస్థలిపురం, డిసెంబర్ 30, మనం న్యూస్: ప్రైవేటు పాఠశాలలో ఉన్నటువంటి వసతులపైన అధ్యయనం చేసి ఆ వివరాలను ప్రభుత్వానికి నివేధించడానికి ఏర్పాటుచేసి కమిటీ అందుకు విరుద్ధంగా ఉందని ఎఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయకార్యదర్శి కె.క్రాంతి ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రొ. తిరుపతిరావు కమిటీ ప్రైవేటు పాఠశాలలో 10 శాతం ఫీజులు పెంచుకోవ చ్చని సూచిం చడంతో పేద, మధ్య తరగతి విద్యార్థుల తల్లి దండ్రులకు భారం కానుందని తక్షనమే ప్రొ.తిరుపతిరావు చేసిన సిఫారసులను ఎడలా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన ఉద్రుతం చేస్తామ ని ఆయన అన్నారు.

మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతా



కమ్యూనిటి హాల్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ లక్ష్మిప్రసన్న

వనస్థలిపురం,డిసెంబర్30,మనంన్యూస్: వనస్థలిపు రం బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సత్యసాగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటి హాల్‌ను స్థానిక కార్పొరేటర్ ముద్దగోని లక్ష్మిప్రసన్న, టీఆర్ఎస్ ఎల్బీనగర్ ఇంచార్జి ముద్దగోని రామ్మోహన్‌గౌడ్‌తో కలసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లక్ష్మిప్రసన్న మాట్లాడుతూ సత్యనగర్ కాలనీలోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించి కాలనీని మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఓవిఆర్ కుమార్, కార్యదర్శి బొమ్మిడి రుపేందర్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు రాజగోపాల్, కోషాధికారి కరుణాకర్, మల్లారెడ్డి, అమరేందర్‌రెడ్డి, నిర్మల, సువర్ణ, ఏరియా కమిటీ సభ్యులు రామచంద్రయ్య, సరస్వతి, సందీఫ్‌రెడ్డి, రాఘవేదర్‌రెడ్డి, రవి, సంజయ్ యాదవ్, అర్చన తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ



నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేస్తున్న ఎడ్ల మల్లేష్

బాలాపూర్, డిసెంబర్ 30, మనంన్యూస్: బాలాపూర్ మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం మీర్‌పేట్ మున్సిపాలిటి పరిధిలోని రైతుబజార్ దగ్గర ఉన్నటు వంటి నిరుపేదలకు టీడీపీ బాలాపూర్ మండల అధ్యక్షులు ఎడ్లమల్లేష్ దుప్పట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి తీవ్రతను తట్టుకోలేక ఎంతో మంది నిరుపేదలు ఎముకలను కొరికే చలిలో ఏ ఆధారం లేకుండా నివసిస్తున్నారని అన్నారు. వారికి మనవతా దృక్పదంతో సాయం చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం కూడా ఈ నిరుపేదల విషయంలో చొరవతీసుకొని తగిన సహాయం చేయాని కోరారు. ఈ కార్యక్రమంలో వాసుసాయి, సుందర రమేయి, సితార మేయి, మహ్మద్, సాలేయి, తదితరులు పాల్గొన్నారు.

దళిత బహుజన పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్నిక

హిమాయత్‌నగర్,డిసెంబర్30,మనం న్యూస్: దళిత బహుజన పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హైకోర్టు న్యాయవాది వడ్డి శ్రీనివాస రావును నియమిస్తున్నట్లు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్ల మూరి కృష్ణ స్వరూప్ శని వారం హిమాయత్ నగర్‌లోని పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో వెల్లడిం చారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లా డుతూ దళిత భహుజను లకు లీగల్ సహాయం అందిస్తానని అ న్నారు. రాజ్యాంగ బద్ధమై న హకులపై చైతన్యం, పౌర హక్కులు, ప్రభుత్వా ల విధి, కోర్టుల, న్యాయ సూత్రాలపై అణగారిన ప్రజలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సిద్ధాంత వెలుగు తో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేపూరి రాజు, కే. రమేష్, తదితరులు ప్గొన్నారు.



శ్రీనివాసరావుకు నియామక పత్రాన్ని అందజేస్తున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

శ్లోకాలో నూతన సంవత్సర వేడుకలు



నూతన సంవత్సర వేడుకల్లో పాల్గోన్న ప్రిన్సిపల్, విద్యార్థులు

తుర్కయంజాల్, డిసెంబరు 30, మనం న్యూస్: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మన్నెగూడలోని శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో శనివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ బిట్ల శ్రీనివాస్‌రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ సంగమేశ్వర్ గుప్తాలు విద్యార్థులతో కలిసి కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం విద్యార్థులు కేరింతలు కొడుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బిట్ల శైలజ, చింతల వీణ, ప్రిన్సిపాల్ ఎలిజబెత్, కో ఆర్డినేటర్ సత్యవతి, జ్యోతిఅరోర, దీపిక, హెచ్‌ఆర్ మేనేజింగ్ పూర్ణిమ, శైలజ, సౌమ్య, క్యాంపస్ ఇంచార్జి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉన్నత స్థాయిలో చూడటం మా సంస్థ లక్ష్యం

బాలాపూర్, డిసెంబర్ 30, మనంన్యూస్ : నిరు పేద విద్యార్థులను ఉన్నత స్థాయిలో చూడటం మా సంస్థ లక్ష్యం అని భారత జనజాగ తి వ్యావస్థాపక అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్‌రెడ్డి అన్నారు. కొలన్ శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పేద విద్యార్థుల ఉన్నత చదు వుల కొరకు శనివారం ఆయన స్వగృహంలో ఆర్థిక సహాయం అందిం చారు. మీర్‌పేట్, అల్మాస్‌గూడ, బడంగ్‌పేట్, మామిడిపల్లి, హయత్ నగర్ గండచెరువులకు చెందిన 9 మంది పేద విద్యార్థులకు ఒకొక్కరికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఉన్నత స్థాయికి ఎదగడానికి పేదరికం శాపం కాకూడదని ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా మన లక్ష్యం విజయం వైపు ఉండాలని ఆయన విద్యార్థులకు సూచిం చారు. ఇప్పటి వరకు జనజాగృతి సంస్థ తరుపున 200 మందికి వివిధ రూపాలలో సహాయం అందించామని ఆయన అన్నారు. ఆర్థిక సహా యం అందుకున్న వారిలో ఆర్.దివ్య, ఆర్. యశ్విక, ఆర్. ఎస్ కంచెన్, పి. త్రిశూల్‌రావు, సాయి శశాంక్, ఆర్. రుత్విక్, ఎస్.చంద్రికలు ఉన్నారు. ఇట్టి చెక్కులను వారి తల్లిదండ్రులకు అందచేశారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి



జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్ధన్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న బొట్ల సాయిలు

నాచారం, డిసెంబర్ 30 మనం న్యూస్: కాప్రా సర్కిల్ పరిధిలోని ఎల్‌ఆర్ ఎస్ లేకుండా భవనలు అనుమతులు ఇస్తున్నారని అమ్ ఆద్మీ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ కన్వీనర్ బొట్ల సాయిలు శనివారం జీహెచ్‌యంసీ కమిషనర్ డా. జనార్ధన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. కాప్రా సర్కిల్ పరిధిలోని మల్లా పూర్ డివిజన్‌లో అక్రమంగా నిర్మాణలు చేస్తున్నారని వాటి అనుమతులు ఏ ప్రతి పతికను మంజూరీ చేశారో..? తెలుపవల్సిందిగా టౌన్ ప్లానింగ్ ఏసీపీలకు 2012 లో అర్‌టీఏ యాక్టు చట్టం ద్వారా వివరాలు అడిగితే మెమే నెంబర్:2522 /1980-4 యంఏ తేది:8-12-1980 సర్టిఫైడ్ కాఫీ ఇచ్చి అధికారులు చేతులు దులుపుకున్నారు. ఈ మధ్య కాలంలో విచ్చల విడిగా అక్రమ నిర్మాణలు జరుగు తున్నాయి. కనీసం జీహెయంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకొకుండా వ్యవహరిస్తున్న తీరుపై కమిషనర్‌కు వివరించారు. దీంతో పాటు ఆ నాడు అర్‌టీ ఏ యాక్టు సెక్షన్ 6(3) కింద ఇప్పుడు సమాచారం ఇవ్వాగలరని ధరఖాస్తు చేశా రు. తక్షణమే అక్రమంగా చేపడుతున్న నిర్మాణాలను నిలిపి వేసి జీహెచ్‌యంసీ అధాయనికి గండి పడకుండా చూడాలని కోరారు.

పారిశ్రామిక వాడ వ్యర్థాలను నియంత్రించాలి

నాచారం, డిసెంబర్ 30 మనం న్యూస్: నాచారం పారిశ్రామిక వాడ నుండి విడుదల చేస్తున్న వ్యర్థలతో చూట్టు పక్కల నివాసం ఉంటు న్న ప్రజలు తీవ్ర మైన సమస్యలు ఎదుర్కొం టున్నట్లు కార్పోరేటర్ శాంతిసాయిజె న్‌శేఖర్ టిఎస్ ఐఐసీ కమిషనర్‌కు యం సురేష్‌కు తెలిపారు. టీఎస్ ఐఐసీ కమిషనర్‌గా నూతనంగా భాద్యతలు స్వీకరి ంచిన సురేష్‌ను శనివారం కలిసి ఇండస్ట్రీ ఏరియ నుండి విష రసాయనాలు, వ్యర్థ జలాలు, వాయు కాలుష్యం వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అనేక సార్లు పారిశ్రామిక వాడలలో నుండి వెలువడుతున్న వ్యర్థలను నివాస ప్రాంతా లను వదల వద్దని తెలియ జేసిన కనీసం పట్టించు కోకపోవడంతో సామన్య ప్రజలు పలు వ్యాధుల బారీన పడుతున్నారు. ఏదైన ప్రమాదం జరిగితే దాని భాద్యత టీఎస్ఐ ఐసీ వహించవల్సి ఉంటు ందని అన్నారు. గతంలో ఉన్న అధికారులకు చేప్పిన పట్టించుకోలేదని, ప్రస్తుతం మీరు భాద్యత లు తీసుకున్నరు. కావున ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మీ దృష్టికి తీసుకొస్తున్నామని తెలిపా రు. ఇప్పటికైన స్పం దించి నివాస ప్రాంతాల లోనికి విష రసాయనాలను వదల కుండా చర్యలు తీసుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ ప్రధాన కార్యదర్శి సాయిజెన్‌శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు సమస్యను వివరిస్తున్న కార్పొరేటర్ శాంతి

ఆధునిక జీవనశైలి థైరాయిడ్‌కు కారణం

గడ్డిఅన్నారం, డిసెంబర్ 30, మనంన్యూస్: ఆధునిక జీవన శైలిలోని ఒత్తిడి థైరాయిడ్‌కు ప్రధాన కారణం అని, థైరాయిడ్ అనేది మానవ శరీరంలో మెడ భాగంలో ఉండే ఒక గ్రంథి, ఇది ఉత్పత్తి చేసే థైరాక్సిన్ అనే హార్మోన్ శరీరంలోని అన్ని జీవక్రియలు సక్రమంగా జరుగడానికి ఉప యోగ పడుతుందని, ఇది మానవ శరీరానికి ఎం తో ముఖ్యమైందని దీనిలోని హెచ్చు తగ్గులే థైరా యిడ్ వ్యాధని డా॥ శ్యాంప్రసాద్ అన్నారు. గడ్డిఅ న్నారం రామాలయం దగ్గర ఉన్న శ్యాంప్రసాద్ ఆసుపత్రిలో మాక్లెడెస్ ఫార్మా కంపెనీ ఆధ్వర్యంలో శనివారం ఉచిత థైరాయిడ్ క్యాంపుని నిర్వహించా రు. ఈ సందర్భంగా డా॥ శ్యాంప్రసాద్ మాట్లాడు తూ థైరాయిడ్ వ్యాధి లో రకాలను బట్టి సాధార ణంగా మతిమరుపు, వెంట్రుకలు రాలిపోవడం, ఆందోళన చెందడం, బరువులో హెచ్చుతగ్గులు వంటి లక్షణాలు కనిపిస్తాయని, వాటిని నిర్లక్ష్యం చేయకుండా రోగనిర్ధారన పరీక్షలు చేయించుకో వాలని, వ్యాధికి గురైన వారు నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో హార్మోన్ మందులతో పాటు ఇతర మందులను క్రమపద్ధతి లో వాడాలని సూచించా రు. వ్యాధిగ్రస్తు లు తినే ఆహారంలో అయోడిన్ మోతాదు పెంచ డం, పం డ్లు కూరగాయలు ఎక్కువగా తీసుకోవ డం, ప్రతి రోజు వ్యాయామ ం చేయడం వంటి ప నుల వల్ల థైరాయిడ్ వ్యాధి ని కొంత వరకు అదుపుచేసుకో వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, మాక్లెడెస్ ఫార్మా కంపెనీ ప్రతినిధులు, పేషెంట్‌లు పాల్గొన్నారు.



ఉచిత థైరాయిడ్ క్యాంపులో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డా. శ్యాంప్రసాద్

కాలనీలో కార్పొరేటర్ పర్యటన

నాచారం, డిసెంబర్ 30 మనం న్యూస్ : మల్లాపూర్ డివిజన్‌లోని బ్రహ్మపురికాలనీలో శనివారం కార్పోరేటర్ పన్నాల దేవేదంర్‌రెడ్డి అధికారులతో కలిసి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ ప్రజలు ఎదర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు నిత్యం ప్రజలతో కలియతీరుగుతూ ఏ చిన్న సమస్య వచ్చిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకపోయి వెంటనే పరిష్కారం చూస్తు ముందుకు సాగుతు న్నట్లు తెలిపారు. ఒక వైపు డివిజన్ అభివృద్ధిపై దృష్టి, మరోక వైపు స్థానిక ప్రజలు నిత్యం ఎదురుకుంటున్న సమస్యలపై ప్రత్యేకమైన దృష్టిపెడు తున్నట్లు పేర్కొన్నారు. మల్లాపూర్‌ను సర్వతో ముఖ అభివృద్ధికి తోడ్పటునం దిస్తు ప్రగతి పథంలో మల్లాపూర్ డివిజన్‌ను నిలిపేందుకు నా సహాయ శక్తుల కృషి చేస్తున్నాని అన్నారు. ప్రతి శనివారం డివిజన్‌లోని ఒక బస్తీకి వెళ్లి అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకొని వెంటనే సమస్యల సాధన కోసం పని చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో శానిటారీ సూపర్‌వైజర్ ధనగౌడ్, ఏఈ వేణు, జలమండలి మేనేజర్ వేణుగోపాల్, డివిజన్ అధ్యక్షులు రాపోలు సతీష్, వార్డు కమిటీ సభ్యులు తీగుళ్ల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కుంటి కృష్ణ, మారు తీరావు, ఎస్‌వి శ్రీను, రమేష్, శోభ, అండాలు, మల్లేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



బ్రహ్మపురి కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

యాసిడ్ పోసుకుని వ్యక్తి ఆత్మహత్యాయత్నం

– జవహర్‌నగర్‌లో కలకలం



ఒంటిపై యాసిడ్ పోసుకున్న సాజిద్

జవహర్‌నగర్, డిసెంబర్ 30, మనంన్యూస్ : జవహర్‌నగర్ గ్రామం చెన్నాపురంలోని స్థలంలో శనివారం రెవెన్యూ అధికారులు కూల్చివేతలు చేపట్టి ప్రభుత్వ సూచిక బోర్డులు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తుండగా ఓ వ్యక్తి అధికారులను అడ్డుకునేందుకు తన శరీరంపై యాసిడ్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించడంతో తీవ్ర ఉద్రికత్త చోటు చేసుకుంది. జవహర్‌నగర్‌కు చెందిన మహ్మద్ ఉమర్ , సాజిద్ సోదరులు చెన్నాపురం చౌరస్తాలోని సర్వే నెంబర్ 354 లో కొన్ని సంవత్సరాలుగా హార్డ్ వేర్ షాప్ నిర్వహిస్తున్నారు. దుకాణం సమీపంలోని ఖాళీ ధలంలో కాప్రా తహసీల్దారు గౌతంకుమార్ ఆదేశాల మేరకు ఆర్ఐ చంద్రశేఖర్, వీఆర్ఓలు ఆ స్థలంలో ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించారు. ఆ స్థలం తమదేనని ఎలాంటి ఆక్రమణలు చేపట్టలేదని కొద్ది సంవత్సరాల నుంచి తాము ఇక్కడే నివసిస్తూ వ్యాపారం చేసుకుంటున్నామని రెవెన్యూ అధికారులను సాజిద్ వేడుకున్నాడు. రెవెన్యూ అధికారులు బాధితుడి గోడును పట్టించుకోకుండా జేసీబీతో ప్రహరీని కూల్చి బోర్డును ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించారు. దీంతో ఆందోళన చెందిన బాధితుడు సాజిద్ అతని దుకాణంలోని క్యాన్‌లో ఉన్న యాసిడ్ ద్రావణాన్ని ఒంటిపై పోసుకున్నాడు వెంటనే స్పందించిన అతని బంధువులు, స్థానికులు సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైధ్యుల సలహ మేరకు బాధితుడిని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఒక్కసారిగా ఈ సంఘటన జరగడంతో ఆ ప్రాంతంలో ఉద్రికత్త పరిస్థితి ఏర్పడింది. దీంతో రెవెన్యూ అధికారులు అక్కడి నుంచి వెళ్లి పోయారు. బాధితుడు గాయాలతో ఆసుపత్రిలో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

అక్రమంగా మిలటరీ మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు

జవహర్‌నగర్, డిసెంబర్ 30, మనంన్యూస్: అక్రమంగా మిలటరీ మధ్యం అమ్ముతున్న ఓ వ్యక్తిని శనివారం ఘట్‌కేసర్ ఎక్సైజ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఎక్సైజ్ సీఐ మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం. జవహర్‌నగర్ గ్రామంలోని బాలాజీనగర్‌లోని బద్రీనాథ్ కిరాణం దుకాణంలో యజమాని రాఘవేంద్ర అక్రమంగా మిలటరీ మధ్యం అమ్ముతున్నారనే సమాచారంతో ఎక్సైజ్ పోలీసులు దాడిని నిర్వహించారు. ఈ దాడిలో 31 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని నిందుతుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదుచేసినట్లు సీఐ మల్లయ్య తెలిపారు. ఈ దాడిలో ఎస్ఐ పాటు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

అనుమానాస్పద మృతి కేసును చేధించిన పోలీసులు

బాలాపూర్, డిసెంబర్ 30, మనం న్యూస్: మహేశ్వరం పోలీసు స్టేషన్ పరిధిలో అనుమానస్పద స్థితిలో మృతి చెందిన మహిళ కేసును శనివారం పోలీసులు చేదించారు. పోలీసుల కథనం ప్రకారం కర్నూల్ జిల్లాకు చెందిన జయమ్మ (40) అనే ఒంటరి మహిళకు, మాదాల రాజు అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి వీరిద్దరు నగరంలో కూలిపని చేసుకుంటూ మహేశ్వరంలో జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 21వ తేదిన వీరిద్దరు కల్లు సేవించి ఇంటికి వెళ్ళారు. రాజు అనే వ్యక్తి జయమ్మను చికెన్ వండమని ఆదేశించగా ఆమె వండనని చెప్పడంతో వారు ఇద్దరు గొడవకు దిగారు. రాజు అనే వ్యక్తి జయమ్మపై దాడిచేసి ఆమెను హత్యచేసి శవంపై ప్లాస్టిక్ కవరును కప్పి పారిపోయాడని పోలీసులు తెలిపారు. నింధితున్ని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న పోలీసులు

ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ పార్టీ నిరంతర పోరాటం



సమావేశంలో పాల్గొన్న నర్సింగరావు

గచ్చిబౌలి, డిసెంబర్ 30, మనం న్యూస్ : ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యదర్శి పుస్తకాల నర్సింగరావు పేర్కొన్నారు. శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం గోపన్‌పల్లి ఎన్‌టిఆర్ నగర్ సిపిఐ పార్టీ నూతన శాఖను ప్రకటించారు. కార్యదర్శిగా కన్యగారి నర్సింహారెడ్డి, సహాయ కార్యదర్శిగా ఎం.డి.లతీఫ్, ఉద్దిన్, ఎం.డి నవాజ్, ఎం.డి.మక్బూల్, కార్యవర్గ సభ్యులుగా ఎం.డి.జాకీర్, ఎం.డి.అతీక్, కన్యగారి లక్ష్మి, ఎం.సత్యవతి, ఎం.డి.మహ్మద్, ఎం.బాలకృష్ణ, కోశాధికారిగా ఎం.డి. షకీల్‌పాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా నర్సింగరావు మాట్లడుతూ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సిపిఐ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలమాకుల జంగయ్య, సయ్యద్‌అఫ్సర్, సిపిఐ శేరిలింగంపల్లి మండల కార్యదర్శి శ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు.

గుట్కా సరఫరా చేస్తున్న ముఠా అరెస్ట్



స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్లు

ఎల్‌బీనగర్, డిసెంబరు 30, మనం న్యూస్: గుట్టుచప్పుడు కాకుం డా గుట్కా, పాన్‌మసాలా ప్యాకెట్లు సరఫరా చేస్తున్న ముగ్గురు వ్యక్తుల ను చైతన్యపురి పోలీసులు అరెస్ట్ చేసి రూ.4 లక్షల విలువైన బొలేరో వాహనం, 180 సంచులలో ఉన్న 1250 గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. శనివారం ఎల్‌బీనగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.... మహబూబాబాద్ జిల్లాకు చెందిన పి.వెంకటరమణ (40) వృత్తిరీత్యా వ్యాపారి. కొత్తపేటకు చెందిన జి.ప్రసాద్‌రెడ్డి, సూర్యానగర్ కాలనీకి చెందిన నవీన్, శ్రీనుభాయ్, శర్మ, శ్రీనివాస్‌లు ముఠాగా ఏర్ప డ్డారు. శ్రీనుభాయ్, శర్మలు కర్నాటకలోని బీదర్ నుంచి గుట్కా, పాన్‌మ సాలా తీసుకొచ్చి ఎల్‌బీనగర్‌కు చెందిన శ్రీనివాస్‌కు సరఫరా చేయగా ఇక్కడి నుంచి నగరంలోని పలు ప్రాంతాలకు సరఫరా చేస్తుంటారు. సమాచారం అందుకున్న చైతన్యపురి పోలీసులు దర్యాప్తు చేపట్టి గుట్కా సరఫరా చేస్తు న్న వెంకటరమణ, ప్రసాద్‌రెడ్డి, నవీన్‌లను అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుంచి సుమారు 4 లక్షల విలు వైన సొత్తును సామాగ్రిని స్వాధీ నం చేశారు. ఈ సమావేశంలో ఎల్‌బీనగర్ ఏసీపీ పృద్వీంధర్‌రావు, చైతన్యపురి సీఐ సైదయ్య తదితరులు,పాల్గొన్నారు.

రాములమ్మకు జీవిత కారాగార శిక్ష

రూ.2 వేలు జరిమానా

పట్టణ సిఐ ప్రతాపలింగం

తాండూరుటౌన్, డిసెంబర్30 (మనం న్యూస్): ఆస్తి విషయంలో అక్కచెల్లెళ్ల మధ్యన గొడవ పడడంతో అక్క వడ్డే అంజిలమ్మపై కిరోసిన్ పోసి నిప్పంటించగా కాలిన గాయాలతో అంజిల మ్మ మృతిచెందింది. 2011లో అప్పటి సిఐ రమేష్ నేరస్తురాలైన రాములమ్మను రిమండ్‌కు తరలించడం జరిగిందని సిఐ ప్రతా ప్‌లింగం తెలిపారు. ఈ కేసు పూర్వపరాలు పరి శీలించిన వికారాబాద్ మెజిస్ట్రేట్ కోల రంగారావు శనివారం నాడు న నేరస్తురాలు రాములమ్మకు జీవిత కారాగార శిక్ష, రూ. 2 వేలు జరిమానా విధించడం జరిగిందని పట్టణ సిఐ ప్రతాప్ లింగం వివరించారు.

దినఫలం (డిసెంబరు 31)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

సాంకేతిక, టెక్నాలజీ రంగాల వాళ్లకు అన్ని విధాలా అనుకూలం. సన్నిహితులతో వినోద కాలక్షేపాల్లో మునిగి తేలుతారు. అదనపు ఆదాయం కోసం ప్రయత్నిస్తారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

వ్యవసాయం, పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం, హార్టికల్చర్, ఆర్థిక రంగాలవారికి అన్ని విధాలా అనుకూలంగా ఉంది. ఖర్చులకు కళ్లెం వేయాలి. ఉద్యోగ పరిస్థితులు అనుకూలంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

టూరిజం, ట్రావెల్, క్రీడలు, టెక్నాలజీ రంగాల వాళ్లకు అనుకూలంగా ఉంటుంది. ఉద్యోగంలో పరిస్థితులు బాగానే ఉంటాయి. ప్రేమ వ్యవహారాలు పెళ్లికి దారితీస్తాయి. సొంత పనులు పూర్తి చేయడంలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

మెరైన్,హోటల్,విమానయానం,నౌకా,వైద్య,ఆరోగ్య రంగాలవారికి బాగుంటుంది.ఉద్యోగాల్లో ఉన్నవారికి స్థాన చలన సూచనలున్నాయి. ఆరోగ్యం పరవాలేదు.ఆదాయం బాగానే ఉంటుంది.సహాయం పొందిన బంధువులు ముఖం చాటేస్తారు.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

రియల్ ఎస్టేట్, వైద్యం, జర్నలిజం, ప్రభుత్వ సేవలు వంటి రంగాలకు అనుకూలంగా ఉంటుంది. ఆదాయం బాగానే ఉంటుంది. ఖర్చులు అదుపు తప్పుతాయి. ఉద్యోగంలో మీకు గుర్తింపు లభిస్తుంది. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కోర్టులు, పోలీస్, జర్నలిజం, స్వయం ఉపాధి, అనాథాశమాలు వంటి రంగాలకు బాగుంటుంది. అనుకోకుండా ఆదాయం కలిసి వచ్చే అవకాశం ఉంది. కోర్టు కేసులు మీకు అనుకూలంగా పరిష్కారం అవుతాయి. పని ఒత్తిడి పెరుగుతుంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

హోటల్, కోర్టులు, పౌరోహిత్యం, వ్యాపార రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. ఎక్కువ సమయం ఆఫీసులోనే గడపాల్సి వస్తుంది. ప్రమోషన్‌కి అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రేమలో పడే అవకాశం ఉంది.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

వైద్యం, పరిశోధనలు, ప్రభుత్వం, సొంత వ్యాపారాలు, మెరైన్, టెక్నికల్, ఎలక్ట్రికల్ వంటి రంగాలవారికి బాగుంటుంది. ఏలిన్నాటి శని కారణంగా పనులు ఆలస్యం అవుతుంటాయి. శనికి దీపం వెలిగిస్తే ఉపశమనం లభించవచ్చు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

క్రీడలు, హాస్పిటల్, కార్పొరేట్, పౌరోహిత్యం, బ్యాంకులు, ఆర్థిక రంగాల వారికి అన్ని విధాలా అనుకూలంగా ఉంటుంది. ఉద్యోగులు ఆర్థికంగా పుంజుకుంటారు. డబ్బులు ఇవ్వాల్సిన వాళ్లు ముఖం చాటేస్తారు. ఆరోగ్యం చూసుకోండి.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం,ధనిష్ట 1,2)

మెరైన్, చేపల పెంపకం, వ్యవసాయం, ట్రావెల్ అండ్ టూరిజం వంటి రంగాలకు బాగుంటుంది. బదిలీలకు అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. చదువుల్లో పిల్లలు ముందడుగు వేస్తారు.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

వైమానికం, పరిశోధనలు, చరిత్ర, తవ్వకాలు, జర్నలిజం, ప్రయాణ రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. ఆదాయానికి లోటుండదు. జీవిత భాగస్వామి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సంతానం నుంచి శుభవార్తలు వింటారు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

పౌరోహిత్యం, దేవాలయాలు, ఆధ్యాత్మికత, మెరైన్, నౌక, వైద్య రంగాలవారికి బాగుంటుంది. ఆదాయం బాగానే ఉంటుంది కానీ ఆరోగ్యం జాగ్రత్త. వాహనాలతో ప్రమాదం ఉంది. దూర ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది.

దేశం గర్వించే స్థాయికి విద్యార్థులు ఎదగాలి

కీసర(డిసెంబరు30)మనంన్యూస్:కీసర మండలం లోని బండ్లగూడ గ్రామంలో లీడ్ ఇండియా భారతరత్నస్ పాఠశాలలో విద్యాజ్యోతి ఉత్సవాలు శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎంవీ రెడ్డి. భారతదేశం గర్వించే స్థాయికి విద్యార్థులు ఎదగాలని, ఏపీజే అబ్దుల్ కలాం గారు ప్రారంభించిన ఈ పాఠశాల దేశంలోనిఅన్ని పాఠశాలలకు మార్గదర్శకమయ్యేల విద్యార్థులు నడవాలి అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం క్రీడలు సంస్కృతి కార్యక్రమాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమోంటోలను మరియు కరపత్రాలను కలెక్టర్ గారి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా లీడ్ ఇండియా భారతరత్నస్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ నల్ల పోయిన సుదర్శనాచార్య గారు తమ లీడ్ ఇండియా 2020 జాతీయోద్యమ అన్ని పాఠశాల లాంటిది కాదు ఇది దేశంలోనే విద్యా వ్యవస్థలో ఉన్న అస మానతలను పూరించే విద్యా ఉద్యమము.లీడ్ ఇండియా భారతరత్నస్ విద్యాధికారి డాక్టర్ పి.స్వర్ణలత రావు మాట్లాడుతూ విద్యార్థులను కావలసిన శారీరకముగా, మానసికముగా బుద్ధి వికాసము ,యోగా,సంగీతం,సంస్కృతికములతో జోడిస్తూ విద్యాజ్యోతి కార్య క్రమాలను ఏర్పాటు చేసిన విష యం ఆమె వివరించారు. పాఠశాల డైరెక్టర్ శ్రీమతి నల్ల బోయిన విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక రత్నంమే తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు విద్యార్థుల దాగిన చైతన్య శక్తిని మేల్కొల్పుటకు భవిష్యత్తులో మన విద్యార్థులు భారత రత్నాలు అవడానికి కృషి చేస్తున్నా మని ఆమె అన్నారు. ఈసందర్భంగా కీసర మండల ఎమ్మార్వో ఉపేందర్ రెడ్డి గారు డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతులు పొందారని వారికి లీడ్ ఇండియా భారతరత్నస్ పాఠశాల తరపున ఆచార్య సుదర్శన్ గారుఅతను వారిని శాలువా సన్మానించారు. విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ యంవి రెడ్డి

తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

శామీర్‌పేట, డిసెంబర్30, మనం న్యూస్ : శామీర్‌పేట మండలం తూంకుంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యా సంఘం (తపస్) నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఉదయం ఆవిష్కరించారు. కార్యక్రమంలో తపస్ రాష్ట్ర నాయకులు న్రా భూపతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు గడప నవీన్, ప్రధాన కార్యదర్శి సురేందర్, ఉపాధ్యక్షులు ప్రభాకర్, పిఈటి సత్తిరెడ్డి, రవీందర్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

అనాధలకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న సాయికృష్ణ

జీడిమెట్ల, డిసెంబర్ 30, మనం న్యూస్ : రోడ్డుపై దిక్కు మొక్కు లేని అనాధలకు మొండి సాయికృష్ణ అసరా గా నిలిచారు. శుక్రవారం రాత్రి కుత్బుల్లాపూర్ నుండి బాలానగర్ వరకు ఫుట్‌పాత్‌పై ఉన్న అనేక మంది అనాధలకు దుప్పట్లు, దుస్తులు అందజేశారు. బైక్ మెకానిక్‌గా తను సంపాదించిన దాంట్లో మిగిలిన మొత్తం నుంచి ఆయన అనాధలకు సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సలీం, కల్యాణ్, కర్ణ,రాజు,ప్రవీణ్,స్వర్ణ,సభానాథ్‌సింగ్,పాల్గొన్నారు.

రజక కులస్తులను ఎస్సీ జాబితాలోకి చేర్చాలి

మేడ్చల్, డిసెంబర్ 30, మనంన్యూస్ : రాష్ట్రంలోని రజక కులస్తులను ఎస్సీ జాబితాలోకి చేర్చాలని తెలంగాణ ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీలక్ష్మీ డిమాండ్ చేశారు ఈ మేరకు ఆమె భద్రాచలం నుండి చేపట్టిన పాదయాత్ర శనివారం (182వ రోజు) మల్కాజిగిరికి చెరుకుంది. ఆమెకు పలువురు రజక సంఘం సోదరులు ఘన స్వాగతం పలికారు. సర్కిల్ పరిధిలోని మౌలాలి డివిజన్ ఓల్డ్ సఫిల్‌గూడ, భరత్‌నగర్, వినాయక్‌నగర్‌లో ఆమె పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీ మాట్లాడుతూ... రాష్ట్రంలోని రజకులను బీసీ గ్రూపు నుండి ఎస్సీ జాబితాలోకి చేర్చేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. తమపాదయాత్ర నేటికి 182 రోజులు, 4,474 కిలో మీటర్లు పూర్తి చేసుకుందని వెల్లడించారు. జనవరి 7వ తేదిన తమ పాదయాత్ర పూర్తి అవుత ుందని ఈ సందర్భంగా నిజాం కళాశాల గ్రౌండ్ వద్ద జరగనున్న సభకు అధిక సంఖ్యలో రజకులు తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ పాదయాత్రలో తెలంగాణ యువజన రజక సంఘం నాయకులు పి.కిరణ్‌కుమార్, రమేష్, నాగరాజు, కొండన్న, సి. శంకర్,రాజేష్, ఆర్. బాలరాజు, డి. నవీన్, నరేష్ పాల్గొన్నారు.



స్వాగతం పలుకుతున్న రజక సంఘం నాయకులు

భారతీయుల జీవన విధానం గోవుతో ముడిపడి ఉంది



చత్రపతి గోశాలను సందర్శించిన శ్రీరామ్‌జీ

జవహర్‌నగర్, డిసెంబర్ 30, మనంన్యూస్ : భారతీయుల జీవన విధానం గోవుతో ముడి పడి ఉందని మహారాష్ట్ర లాతూర్ ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారక్ శ్రీరామ్ జీ అన్నారు. శనివారం జవహర్‌నగర్‌లోని బీజేఆర్‌నగర్‌లో గల చత్రపతి గోశాలను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మనిషి నాగరికత అలవర్చుకున్న నాటి నుండి గోవు హితోదకంగా జాతికి వెన్ను దన్నుగా నిలుస్తోందన్నారు. భారతీయ జీవన విధానం ప్రకారం గోవు గోమాతగా విశేష పూజలు అందుకుంటూ ఎన్నో రకాలైన గో సంపదను మనకు అందచేస్తుందని ప్రస్తుత తరుణంలో అంతరించి పోతున్న దేశివాళి గోవులను రక్షించుకోవాల్సిన బాధ్యత నేటి యువతరంపై ఎంతో బీజేఆర్‌నగర్‌లో చత్రపతి గోశాల నిర్వాహకులను ఆయన అభినందించారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న లావణ్య

మేడ్చల్, డిసెంబర్ 30, మనంన్యూస్ : అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మల్కాజిగిరి సర్కిల్ అసిస్టెంట్ ఇంజనీర్ లావణ్య అన్నారు. మౌలాలి మెయిన్ రోడ్డు నుంచి సత్తయ్యనగర్ వరకు రూ.5 లక్షల వ్యయంతో నూతనంగా చేపడుతున్న భగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా_డుతూ... అభివృద్ధి పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించామన్నారు. ఈ సందర్భంగా సత్తయ్యనగర్ కాలనీ ప్రముఖులు, సీనియర్ నేత గున్నాల లక్ష్మణ్‌గౌడ్ మాట్లాడుతూ... సత్తయ్యనగర్‌లో డ్రైనేజీ సమస్య నెలకొని ఉందని, దీంతో కాలనీ వాసులంతా మురుగు కంపు భరించ లేక ఎన్నో ఇబ్బందులు పడ్డామన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసుల తరుపున తాము ఎమ్మెల్యే చింతల కనకారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు శ్రీనివాస్ శర్మ, చంద్రశేఖ్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కెపిహెచ్‌బికాలనీ భాష్యం స్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్

కెపిహెచ్‌బికాలనీ, డిసెంబర్ 30, మనం న్యూస్: చిన్నారులకు విద్యతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బాలాజీనగర్ కార్పొరేటర్ కావ్య హరీష్‌రెడ్డి అన్నారు. శనివారం డివిజన్ పరిధి లోని కెపిహెచ్‌బికాలనీ మూడవఫేజ్ లోని భాష్యం స్కూల్‌లో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్‌కు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన సంస్కృతితో పాటు మన వంటలను కూడా చిన్నారులకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు అన్ని విషయాలపై ఆవగాహన అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు తులసిరెడ్డి, నాయకులు రాజిరెడ్డి, శివారెడ్డి, పద్మ, రమాకుమారి మారుతి పాల్గొన్నారు.

కలుషిత నీటి సమస్యపై ఫిర్యాదు

కెపిహెచ్‌బికాలనీ రెండవ రోడ్డు ఇడబ్ల్యూఎస్‌లలో తాగునీరు కలుషితమై సరఫరా అవుతుందని బాలాజీనగర్ కార్పొరేటర్ జలమండలి జనరల్ మేనేజర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కలుషిత నీరు సరఫరా అవుతున్న తీరును వివరిస్తూ కార్పొరేటర్ జలమండలి అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన జలమండలి జనరల్ మేనేజర్ అనిల్ కుమార్ త్వరలో ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తాన ని హామీ ఇచ్చారు. వార్డ్ కమిటీ సభ్యులు పట్లోళ్ల సాయినాథ్‌రెడ్డి, తులసిరెడ్డి, నాయకులు రాజిరెడ్డి, శివారెడ్డి,పద్మ,రమాకుమారి, మారుతి పాల్గొన్నారు.



ఫుడ్ ఫెస్టివల్‌ని సందర్శిస్తున్న కావ్యహరీష్‌రెడ్డి

అభివృద్ధి పనుల పరిశీలన

బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కెపిహెచ్‌బి కాలనీ మొదటి రోడ్డులోని గ్రౌండ్‌లో రూ.27.83 లక్షల వ్యయంతో చేపట్టిన బాల్‌కోర్ట్, బీచ్, వాలీ బాల్ కోర్టు, క్రికెట్ ప్రాక్టిస్ మైదానాల పనులను కార్పొరేటర్ కావ్యహరీష్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో క్రీడాకారుల కోసం ఉన్న మైదానాలను అభివద్ధి చేస్తున్నామన్నారు.

ఐక్యతతోనే కురుమల హక్కులను సాధించుకుందాం



సమావేశంలో మాట్లాడుతున్న కురుమ సంఘం నేతలు

మేడ్చల్, డిసెంబర్ 30, మనంన్యూస్ : ఐక్యతతోనే కురుమల హక్కు లను సాధించుకుందామని కురుమ సంఘం వినాయక్‌నగర్ (137) డివిజన్ అధ్యక్షుడు కానుగంటి పరంధాములు ,మౌలాలి (138) డివిజన్ కురుమ సంఘం అధ్యక్షుడు జోగుకుమారస్వామిలు అన్నారు. శనివారం మౌలాలి ఓల్డ్ సఫిల్‌గూడలోని వీ వీ గార్డెన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎగ్గే మల్లేష్‌కు ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టి సముచిత పదవిని అప్పగించడం హర్షనీయ మని అన్నారు. ఈ కార్యక్రమంలో 137 డివిజన్ ఉపాధ్యక్షుడు మొటికె చంద్రశేఖర్, యువజన నాయకుడు ఆసర్ల శ్రీకాంత్, జోగు శ్రీనివాస్, రమేష్, కెమిడి యాదగిరి తదితరులు పాల్గొన్నారు

గ్రామ కంఠాన్ని రీ సర్వే చేసి రెడ్ మార్క్ ప్లాట్ల సమస్యను పరిష్కరించాలి

జవహర్‌నగర్, డిసెంబర్ 30, మనంన్యూస్ : జవహర్‌నగర్ గ్రామంలో గ్రామ కంఠాన్ని రిసర్వే చేసి రెడ్ మార్క్ ప్లాట్లసమస్యను పరిష్కరించాలని పలువురు ఎంపీటీసీలు శనివారం కాప్రా తహసీల్దార్ గౌతంకుమార్‌కు వినతిపత్రం అందచేశారు జవహర్‌నగర్ గ్రామంలో 2015-2016లో 318 ఎకరాలను గ్రామ కంఠంగా గుర్తించి అందులో సుమారు 249 ఖాళీ ప్లాట్లను రెడ్ మార్క్‌గా గుర్తించారని, దీని వల్ల గ్రామంలోని నిరుపేద ప్రజలు అన్యాయానికి గురవుతున్నారని , తిరిగి రీ సర్వే నిర్వహించి నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సతీష్, పరుశురామ్, శంకర్, మంజులా, రాధా రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను హామీలతో సరిపెడుతున్న తెలంగాణ సర్కార్

- **బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నర్సిములు**



మాట్లాడుతున్న అధ్యక్షులు భద్రేశ్వర్

తాండూరు టౌన్,డిసెంబర్30(మనంన్యూస్): ప్రజల సమస్యలను గాలికి వదిలి అమలుకు నోచని హామిలను తెలంగాణ ప్రభుత్వం హామిలను ఇస్తుందని బిజేపి సీనియర్ నాయకులు పటేల్ రవిశంకర్ విమర్శించారు.శనివారం తాండూరు పట్టణంలోని సమద్ పక్షన్ హాల్ నందు పట్టణ బిజెపి అధ్యక్షుడు బంటారం బద్రేశ్వర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అథితిగా పాల్గొన్నారు. ఈ సంద ర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తాండూరులో నెలకొన్న అనేక సమస్యలను వదిలి అమలుకు నోచని హామిలను ఇస్తు కాలం వెళ్లదీస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్, పట్టణ కార్యదర్శి పి.బాల్‌రాజు, అంజలి,లలిత, సురేష్, పాండు,చంద్రశేఖర్,పటేల్ విజయ్‌కుమార్, కృష్ణముదిరాజు, వెంకటయ్య, గాజు ల శాంతకుమార్,తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎస్‌సిఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడుగా విజయ్‌కృష్ణ ఎన్నిక



నియామక పత్రాన్ని అందుకుంటున్న కోటా విజయ్‌కృష్ణ

జీడిమెట్ల, డిసెంబర్ 30, మనం న్యూస్ : షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి (ఎస్‌సిఆర్‌పిఎస్) మేడ్చల్ జిల్లా ఉపాధాక్షుడుగా విజయ్‌కష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజీవ్ గాంధీనగర్ అంబేద్కర్ భవనంలో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుదర్శన్‌బాబు, దాసరి రవీందర్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భ ంగా ఆయన మాట్లాడుతూ దళిత జాతి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.యాదగిరి, అశోక్,దళిత సంఘాల ఐక్య వేదిక ఛైర్మన్ యం.సత్యనారయణ పాల్గొన్నారు.

మద్యపానంపై విద్యార్థుల అవగాహన ర్యాలీ

జీడిమెట్ల, డిసెంబర్ 30, మనం న్యూస్ః మద్యం తాగి వాహనం నడిపి జీవితాన్ని కొల్పోవద్దని షాపూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల బుచ్చమ్మ, బాల మల్లేష్ పేర్కొన్నారు. శనివారం సూరారం డివిజన్ పరిధి షాపూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, జూనియర్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని ప్రచారం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల పట్ల అందరికీ అవగహన అవసరమన్నారు. మత్తు పదార్థాలకు నిరసనగా తల్లిదండ్రులతో పాటు అందరూ కదలాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో బాలల హక్కుల కమిటీ సభ్యులు నారాయణరావు, మధుబాబు పాల్గొన్నారు.



మద్యపానంపై అవగాహన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

వరినారు మడులను చలి నుంచి కాపాడుకోవాలి

- **మండల వ్యవసాయాధికారి రమేశ్**

శామీర్‌పేట, డిసెంబర్30, మనం న్యూస్ : రైతులు వరినారుమడు లను చలినుంచి కాపాడుకోవాలని మండల వ్యవసాయాధికారి రమేశ్ సూచించారు. శనివారం శామీర్‌పేట మండలం నాగిశెట్టిపల్లి గ్రామంలో ఆ గ్రామ రైతు సమన్వయ సమితి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఓ రమేశ్ మాట్లాడుతూ... రైతుల వారీగా గ్రామంలో పంట వివరాలను సేకరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు మధుకర్‌రెడ్డి, విష్ణుగౌడ్, గ్రామ కన్వీనర్ కృపాకర్‌రెడ్డి, గ్రామ రైతు సమన్వయ సమితి సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



నాగిశెట్టిపల్లి గ్రామంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎఓ రమేశ్

నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

- **డిఎస్పీ రామచంద్రుడు**



మాట్లాడుతున్న డిఎస్పీ

తాండూరు టౌన్, డిసెంబ ర్30 (మనంన్యూస్): డిసెంబర్ 31 నూతన సంవ త్సరం వేడుకలను నిర్వహించబోయే ప్రజలు తగిన సూచనలను పాటించి పట్టణంలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులకు సహకరిం చాలని తాండూరు డిఎస్పీ రామచంద్రుడు సూచించారు. శనివారం విలేకరుల సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ డిసెంబర్ 31వ తేదీన రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు తాండూరు పోలీసుల ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి పట్టుబడిన వ్యక్తుల వాహనములను సీజ్ చేయ డం జరుగుతుందని, కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందన్నారు. రాత్రి 11గంటల తర్వాత బాణాసంచ పేల్చరాదని సూచించారు.డిసెంబర్ 31న రాత్రి సమయంలో డిజేలు నిర్వహించరాదని,ఒకవేళ నిర్వహించినట్లయితే ఆ వ్యక్తులపై , డిజే యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. యువకులు మద్యం సేవించి, రోడ్లపై ఇష్టానుసారంగా తిరిగి ప్రజా శాంతికి భంగం కలిగించరాదని సూచించారు.

2017లో.. అద్భుత ప్రగతి..

జీహెచ్ఎంసీకి సూపర్ ఇయర్..



1. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం..



హైదరాబాద్ నగరాన్ని మురికి వాడల రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రవేశపెట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పథకంలో భాగంగా రూ. 8,598.58 కోట్ల వ్యయంతో లక్ష ఇళ్ల నిర్మాణాలకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకొని నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయి. దేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా 580 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ. 7.90లక్షల వ్యయం తో రెండు బెడ్‌రూంలు, రెండు బాత్రూమ్లు, ఒక కిచెన్, హాల్‌తో నిర్మిస్తున్న ఈ డబుల్ బెడ్‌రూం ఇళ్లలో మరికొద్ది రోజుల్లో ఎరుకల నాంచారమ్మ బస్తీ, సింగం తండాలలో డబుల్ బెడ్‌రూంలు సిద్ధం కానున్నాయి. ఇప్పటి వర కు మరెక్కడా సఫలీకృతం కాని విధంగా గ్రేట ర్లో 41 బస్తీలలో నివాసితులను ఖాళీ చేయిం చి ఇన్సిటు పద్ధతిలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం చేపట్టడంలో జీహెచ్ఎంసీ విజయం సాధించింది. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రితో సహా అనేక రాష్ట్రాల ప్రతినిధులు డబుల్ బెడ్‌రూం ఇళ్ల పథకాన్ని స్వయంగా సందర్శించి ప్రశంసించారు.

2. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్..




రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా జీహెచ్ఎంసీ సాంకేతికతను ఉపయోగించడం ద్వారా ఇతర శాఖల కన్నా ముందంజలో ఉంది. ఈ-ఆఫీస్ నిర్వహణ, టౌన్‌ప్లానింగ్ విభాగంలో ఆన్‌లైన్ పద్ధతిలో భవన నిర్మాణ అనుమతులు, వాహనాలకు జీపీఎస్ మ్యాపింగ్, రికార్డుల డిజిటలైజేషన్, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల మంజూరు, మైజీహెచ్ఎంసీ యాప్ ద్వారా సమస్యల సత్వర పరిష్కారం, స్వచ్ఛదూత్, మస్కిటోయాప్ ద్వారా స్వచ్ఛ కార్యక్రమాలపై ప్రజల్లో చైతన్యం తేవడం ద్వారా జీహెచ్ఎంసీ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ముందంజలో ఉంది.

3. ఆన్‌లైన్ టౌన్‌ప్లానింగ్..




నగరంలో భవన నిర్మాణ రంగంలో మరింత పారదర్శకత తేవడంతో పాటు అవినీతిని తగ్గించడం, వేగంగా సర్వీసులను అందించ డానికి మొత్తం టౌన్‌ప్లానింగ్ విభాగంలో అన్ని సేవలను ఆన్‌లైన్ ద్వారా అందించడం ద్వారా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో నిలవ డానికి కీలక పాత్ర వహించింది. డీపీఎంఎస్ విధానం ద్వారా భవన నిర్మాణ అనుమతులు, ఓసీలు జారీచేయడం, బహుళ అంతస్తులు, క మర్షియల్ భవన నిర్మాణాలకు కూడా ఆన్‌లైన్ విధానం ద్వారానే అనుమతులు అందిండచం ద్వారా టౌన్ ప్లానింగ్ ఆధునిక, సాంకేతికతను పూర్తిస్థాయిలో అందిపుచ్చుకుంది. 2014 సంవత్సరం నుంచి ఈ-ఆఫీసును అమలు చేయడంతో పాటు నాలుగు లక్షలకుపైగా రికార్డులను స్కానింగ్, డిజిటలైజ్ చేయడంలో టౌన్‌ప్లానింగ్ విభాగం విజయం సాధించింది.

4. 2,399 కోట్లతో ఎస్ఆర్‌డీపీ ..




హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ రహిత నగ రంగా తీర్చిదిద్దడానికి వ్యూహాత్మక రహదారు అభివృద్ధి పథకం (ఎస్.ఆర్.డి.పి)ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించింది. దీనిలో భాగంగా మొదటి దశలో రూ. 2399.64కోట్ల వ్యయం తో పలు ఫ్లైఓవర్లు, కారిడార్లు, రోడ్ అండర్ బ్రిడ్జి, కేబుల్ బ్రిడ్జి నిర్మాణాల పనులు ము మ్మరంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా రూ. 436కోట్ల వ్యయంతో కె.బి.ఆర్ పార్కు చుట్టూ ఫ్లైఓవర్ల నిర్మాణం, రూ. 184కోట్ల వ్యయంతో దుర్గం చెరువుపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణం. రూ. 150కోట్ల వ్యయంతో రోడ్ నెం-45 జూబ్లీహిల్స్ నుండి దుర్గం చెరువు వరకు ఎలివేటెడ్ కారిడార్, రూ. 333.55కోట్ల వ్యయంతో 7టూంబ్స్, ఫిలింనగర్ రోడ్, ఓయు కాలనీ మీదుగా విస్పర్‌వ్యాలీ జంక్షన్ వరకు ఫ్లైఓవర్ నిర్మాణం, రూ. 263.09కోట్ల వ్యయంతో బొటానికల్ గార్డెన్, కొత్తగూడ మీదుగా కొండాపూర్ జంక్షన్ వరకు ఫ్లైఓవర్ నిర్మాణం. రూ. 279కోట్ల వ్యయంతో బయో డైవర్సిటీ, మైండ్‌స్పేస్, అయ్యప్ప సొసైటీ, రాజీవ్‌గాంధీ జంక్షన్లలో ఫ్లైఓవర్ల నిర్మాణం. రూ. 448కోట్ల వ్యయంతో ఎల్బీనగర్ పరిసర ప్రాంతాల్లో ఫ్లైఓవర్ల నిర్మాణం. రూ. 132కోట్ల వ్యయంతో ఓవైసీ ఆసుపత్రి, బహదూర్పుర జంక్షన్ల వద్ద ఫ్లైఓవర్ల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. ముఖ్యమంత్రి కె.చంద్ర శేఖర్రావు మార్గదర్శకత్వంతో చేపట్టిన ఎస్.ఆర్.డి.పి పనుల పూర్తితో హైదరాబాద్ నగర రూపురేఖలు మరో రెండేళ్లలో పూర్తిగా మారి నగరవాసుల ట్రాఫిక్ కష్టాలు తీర నున్నాయి

5. 230కోట్లతో నాలాల విస్తరణ..



అక్రమ నిర్మాణాలు, దురాక్రమణలకు గురైన నాలాల విస్తరణ ద్వారా వర్షపునీరు సులువుగా వెళ్లడానికిగాను అడ్డంకిగా ఉన్న వివిధ నాలాల్లోని 47 సమస్యాత్మక ప్రాంతాలలో రూ. 230కోట్ల వ్యయంతో నాలాల విస్తరణ చేపట్టే పనులు ముమ్మరంగా సాగుతోంది. దీనికి తోడుగా మరో 62కోట్ల రూపాయల వ్యయంతో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల గుర్తించిన మరో 13 ప్రధాన సమస్యాత్మక ప్రాంతాల్లో నాలాల విస్తరణ పనులు చేపట్ట నున్నారు. మిగిలిన నాలాల విస్తరణను దశల వారిగా చేపట్టాలని జీహెచ్ఎంసీ నిర్ణయిం చింది.

6. చార్మినార్ పాదాచారుల ప్రాజెక్ట్..



చార్మినార్ను మరింత పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి రూ. 35.10కోట్లతో చేపట్టిన చార్మినార్ ఫెడెస్ట్రియన్ ప్రాజెక్ట్లో భాగంగా 5.40కిలోమీటర్ల ఔటర్ రింగ్రోడ్ నిర్మాణ పనులను చేపట్టగా 4.82కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం పూర్తి అయింది. 2.3కిలోమీటర్ల ఇన్నర్ రింగ్రోడ్ కూడా పూర్తి చేయడం జరిగింది. చారిత్రక ప్రాధాన్యం ఉన్న చార్ కమాన్ల అభివృద్ధిని కూడా చేపట్టింది. అమృత్సర్ స్వర్ణ దేవాలయం పరిసర ప్రాంతాల్లో చేపట్టిన విధంగా చార్మినార్ పరిసర ప్రాంతాలను కూడా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తుంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటి ంచిన స్వచ్ఛ ఐకాన్లో భాగంగా చార్మినార్ పరిసర ప్రాంతాల్లో అభివృద్ధికి సీఎస్ఆర్ కింద ఎన్.టి.పి.సి నిధులను అందజేయనున్నది.

7. 117 జంక్షన్ల అభివృద్ధి..



హైదరాబాద్ నగరంలో మెరుగైన ట్రాఫిక్ వ్యవస్థ నిర్వహణకు మొదటి దశలో 35జంక్షన్ల అభివృద్ధి, రెండవ దశలో మరో 30జంక్షన్ల అభివృద్ధిని చేపట్టడం జరిగింది. వచ్చే ఏడు సంవత్సరాలకు ఉండే ట్రాఫిక్‌ను పరిగణలోకి తీసుకొని ఈ జంక్షన్ల అభివృద్ధి చేపట్టడం జరిగింది.

8. పెద్ద స్థాయిలో ఎల్ఈడీ ప్రాజెక్టు..



గ్రేటర్ హైదరాబాద్‌లో ఉన్న 4.54లక్షల సాంప్ర దాయక వీధి దీపాల స్థానంలో ఎల్.ఇ.డి లైట్లను అమర్చే అతి పెద్ద ప్రక్రియను జీహెచ్ ఎంసీ ప్రారంభించింది. ఇంత పెద్ద స్థాయిలో ఎల్.ఇ.డి లైట్ల మార్పిడి చేపట్టిన కార్పొరేషన్గా జీహెచ్ఎంసీ ప్రత్యేకత సాధించింది. ఎల్.ఇ.డి లైట్ల మార్పిడి ద్వారా సంవత్సరానికి 162.15 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం ఆదా అవడంతో పాటు రూ. 115.13 కోట్లు జీహెచ్ఎంసీకి మిగులు కానుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తి అయితే సంవత్సరానికి 1,29,719 టన్నుల కార్బన్-డై-ఆక్సైడ్ వాయువు విడుదల కూడా తగ్గనుంది.

9. 40మోడల్ మార్కెట్ల నిర్మాణం..



కోటికిపైగా జనాభా కలిగిన హైదరాబాద్ నగరంలో తగు సంఖ్యలో వ్యవసాయ మార్కెట్లను ఏర్పాటు చేయడానికి జీహెచ్ఎంపీ భారీ ప్రణాళిక రూపొందించింది. దీనిలోభాగంగా రూ. 20కోట్ల వ్యయంతో 40 ప్రాంతాల్లో మో డల్ మార్కెట్లను నిర్మిస్తోంది. ఇప్పటి వరకు 28మోడల్ మార్కెట్ల నిర్మాణం పూర్తికాగా మిగిలిన 12మార్కెట్లు పురోగతిలో ఉన్నాయి.

10.మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్లు..

నగరంలోని నిరుపేదల సౌకర్యార్థం 16 మల్టీపర్పస్ ఫంక్షన్హాళ్లను జీహెచ్ఎంసీ నిర్మిస్తోంది. మొత్తం 24,700చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు అంతస్తుల్లో నిర్మించే ఈ మల్టీపర్పస్ ఫంక్షన్హాళ్ల వల్ల సమావేశాలు, శుభ కార్యాలు, ఇతర సమావేశాలు నిర్వహించుకునే వీలుంది. ప్రస్తుతం రూ. 30.32కోట్లతో 16ఫంక్షన్హాళ్లకు గాను ఐదు పూర్తికాగా మిగిలినవి పురోగతిలో ఉన్నాయి.

11. గ్రేవ్‌యార్డుల అభివృద్ధి..

నగరంలోని 24 శ్మశానవాటికలను రూ. 24.13కోట్ల వ్యయంతో అభివృద్ధి చేపట్టడం జరిగింది. వీటిలో ఇప్పటికే పది పనులు పూర్తికాగా మరో 14 పురోగతిలో ఉన్నాయి.

12. ఫుట్‌ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం..

నగరంలో రూ. 3.82కోట్ల వ్యయంతో ఐదు ప్రాంతాల్లో ఫుట్‌ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టడం జరిగింది. టిప్పుఖాన్ బ్రిడ్జి, సరోజిని దేవి ఆసుపత్రి, మహావీర్ ఆసుపత్రి, కేర్ ఆసు పత్రి, గ్రీన్ల్యాండ్స్ గెస్ట్‌హౌస్ వద్ద ఈ ఫుట్‌ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి.



13. 63 చెరువుల అభివృద్ధి..

జీహెచ్ఎంసీ పరిధిలో ప్రస్తుతం 165 చెరువులున్నాయి. వీటిలో ఎన్నో చెరువులు మురికినీటి కుంటలుగా మారి, కబ్జాలకు గురవుతున్నాయి. ఈ చెరువుల పరిరక్షణకు జీహెచ్ఎంసీ ప్రణాళికలు సిద్ధం చేసింది. 63 చెరువులను రూ. 94.17కోట్ల వ్యయంతో చేపట్టగా వీటిలో 50 చెరువుల్లో అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయి.

14. 30 నిమజ్జన కొలనులు..

నగరంలోని చెరువులు గణేష్ విగ్రహాల నిమజ్జనం వల్ల కాలుష్యానికి గురవుతున్నాం ఐ. కా లుష్య నివారణకు రూ. 27.81కోట్ల వ్యయం తో 30 చెరువుల్లో ప్రత్యేకంగా గణేష్ నిమజ్జన కొలనుల నిర్మాణాన్ని చేపట్టింది. వీటిలో 13 పూర్తికాగా మిగిలినవి పురోగతిలో ఉన్నాయి.

15. అత్యాధునిక జంతు వదశాలలు..

దేశంలోనే అత్యంత ఆధునిక, మెకనైజ్డ్ జంతు వదశాలలను నాలుగు ప్రాంతాల్లో ఏర్పాటు చేసింది. అంబర్పేట్, గొలిపుర, రాంనాస్పుర, న్యూబోయిగూడలో ఈ ఆధునిక జంతు వదశాలలు ఏర్పాటు చేయడంతో పాటు రూ. 70కోట్లతో చెంగిచర్లలో కామన్ రెండరింగ్ ప్లాంట్ను జీహెచ్ఎంసీ నిర్మించింది.

16. జిమ్నాసియాల ఏర్పాటు..



నగర యువతలో క్రీడల పట్ల ఆసక్తి కల్పించడం, శారీరక దృఢత్వం పెంపొందించడానికి గాను జిమ్నాసియాలను ఏర్పాటు చేసింది. ఎక్కడైతే 1000 చ.అ.విస్తీర్ణంలో ఈ జిమ్నాసి యాలకు ఏర్పాటు చేశారు. రూ. 45.13కోట్ల వ్యయంతో 14 స్పోర్ట్స్ కాంప్లెక్సు, స్విమ్మింగ్పూల్స్, స్టేడియాలను నిర్మించారు.

17. ఒలంపియన్లకు ఆర్థిక సహాయం..

గతంలో ఒలంపిక్, ఆసియా క్రీడలు, ఇతర అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొని రాష్ట్రానికి పేరు తెచ్చిన 60సంవత్సరాలకు పై బడ్డ హైదరాబాద్లోని క్రీడాకారులను ఆర్థిక సహాయం జీహెచ్ఎంసీ అందజేస్తోంది.


18. 13 కోట్లతో ఫిష్ మార్కెట్లు..

నాలుగు ప్రాంతాల్లో రూ. 13 కోట్ల వ్యయంతో ఫిష్మార్కెట్ల నిర్మాణాన్ని జీహెచ్ఎంసీ చేపట్టిం ది. కూకట్పల్లి, బేగంబజార్, నాచారం, చిలు కలగూడలో ఈ ఫిష్మార్కెట్లను చేపట్టగా నాచా రంలో ఫిష్మార్కెట్ నిర్మాణం పురోగతిలో ఉండ గా కూకట్పల్లి, బేగంబజార్, చిలుకలగూడలు టెండర్ స్థాయిలో ఉన్నాయి.

19. రూ. 4.61కోట్ల వ్యయంతో త్రాగునీటి సరఫరా..

గ్రేటర్ హైదరాబాద్లో ఉత్పత్తి అయ్యే చెత్తను తరలించే జవహర్నగర్తో పాటు 12గ్రామాలకు సురక్షిత మంచినీటి సరఫరా అందించేందుకు రూ.4.61కోట్లను జీహెచ్ఎంసీ విడుదల చేసింది. వీటిలో రూ. 3.46కోట్లు మంచినీటి సరఫరాకు, రూ. 1.15 కోట్లు 200ఎంఎం వాటర్ సప్లై పైప్లైన్లకు కేటాయించారు.

20. వ్యర్థాలకు ట్రీట్‌మెంట్..



గత దశాబ్దన్నర కాలంగా హైదరాబాద్‌లోని చెత్తను తరలించే జవహర్‌నగర్ డంప్‌యార్డులో పేరుకున్న 6.50లక్షల టన్నుల చెత్త ద్వారా ప్రతిరోజు ఉత్పత్తి అయ్యే కాలుష్య భరితమైన ద్రవాలు (లీచెట్)లను శుద్ధిచేయడానికి రూ.1.86కోట్ల వ్యయంతో ప్రత్యేకంగా ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేశాం. దీని ద్వారా పరిసర గ్రామాల్లోని చెరువులు, భూగర్భ జలాలు కాలుష్యబారిన పడకుండా ఉన్నాయి.

21. వ్యర్థాల రీసైక్లింగ్ ప్లాంట్లు..

న్యూఢిల్లీ, నాగ్పూర్ నగరాల అనంతరం కేవలం హైదరాబాద్ నగరంలోనే భవన నిర్మాణ వ్యర్థాల రీసైక్లింగ్ ప్లాంట్లను రెండు ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ప్రక్రియ పురోగతిలో ఉంది. వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం ద్వారా ఇటుకలు, పేవర్ బ్లాక్లు, ఇసుక, కంకర విడిగా చేయడంతో పాటు నిర్మాణాలకు అవసరమ య్యే మెటీరియల్ తయారీ చేయడానికి ఫతుల్లాగూడ, జీడిమెట్లలో ఈ ప్లాంట్లు ఏర్పాటు కానున్నాయి.

22. ఈ-లైబ్రరీల ఏర్పాటు..



నగర ప్రజల్లో పఠనాసక్తిని రేకెత్తించడం, యువతకు పోటీ పరీక్షలకు కావాల్సిన సమాచారం అందించడానికి గాను కాలనీలు, కమ్యూ నిటీ హాళ్లలో ఈ -లైబ్రరీలను ఏర్పాటు చేసింది.

23. ఇ-ఆఫీస్ నిర్వహణ..

జీహెచ్ఎంసీలో 2014 నవంబర్ 5వ తేదీన ప్రారంభించిన ఇ-ఆఫీస్ జాతీయ స్థాయిలో ఇ-గవర్నెన్స్ కార్యక్రమానికి ప్రధాన భాగ స్వామిగా మారింది. జీహెచ్ఎంసీలోని అన్ని రకాల ఫైళ్లు ఎలక్ట్రానిక్ రూపంలో నిర్వహించడం జరుగుతుంది. ప్రతి ఫైల్ మూమెంట్ను స్పష్టంగా తెలుసుకునే అవకాశం కూడా ఇ-ఆఫీస్ ద్వారా ప్రత్యేక వెసులుబాటు ఉంది.

24. మై-జీహెచ్ఎంసీ మొబైల్ యాప్..

నగరంలోని వివిధ సమస్యలను నేరుగా జీహె చ్ఎంసీ దృష్టికి తేవడానికిగాను 15-07- 2016న మై-జీహెచ్ఎంసీ మొబైల్ యాప్ను ప్రత్యేకంగా ప్రవేశపెట్టారు. ఈ మొబైల్ యాప్‌ను ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో 2.70లక్షల మంది డౌన్లోడ్ చేసుకున్నారు. ఈ మొబైల్ యాప్ ద్వారా నగరవాసులు తమ ఆస్తిపన్ను, ట్రేడ్ లైసెన్సును చెల్లించడంతో పాటు జనన, మరణ సర్టిఫికెట్లను కూడా డౌన్లోడ్ చేసుకునే వెసులుబాటును కల్పించారు.

25. స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమం..



2017లో 500 నగరాలకు నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్లో హైదరాబాద్ నగరం మెట్రో నగరాల్లో ప్రథమ స్థానం పొందిన స్ఫూర్తిలో 2018లోను జరిగే స్వచ్ఛ సర్వేక్షణ్లో మొదటి స్థానం పొందడానికి తీవ్రంగా శ్రమిస్తోంది. 29 కోట్ల రూపాయల వ్యయంలో 44లక్షల డస్ట్బిన్లను తడి, పొడి చెత్త వేర్వేరు చేయడానికి ప్రవేశపెట్టింది. తిరిగి మరో 500 స్వచ్ఛ ఆటో ట్రాలీలను కూడా కొత్తగా సమకూర్చుకుంటోంది.

26. మా ఇంటి నేస్తం..

గ్రేటర్ హైదరాబాద్లో వీధికుక్కలను దత్తత తీసుకునే వినూత్న కార్యక్రమాన్ని జీహెచ్ఎంసీ ప్రారంభించింది. దీనిలో భాగంగా ఇప్పటి వరకు 1,617 వీధికుక్కలను దత్తత చేపట్టడం జరిగింది.

27. కుటుంబంగా కలిసి ఉందాం.. చెత్తను విడదీద్దాం..

గ్రేటర్ హైదరాబాద్‌లో తడి, పొడి చెత్తను విడదీసే కార్యక్రమాన్ని సామాజిక కార్యక్రమానికి అనుసంధానిస్తూ వినూత్న రీతిలో కుటుంబంగా కలిసి ఉందాం...చెత్తను విడదీద్దాం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. వివిధ కారణాలచే విడిపోయిన జంటలను తిరిగి కలపడం జరిగింది.

28. ఇంటింటికి రెండు డస్ట్‌బిన్ల పంపిణీ..

దేశంలో మరే నగరంలో లేని విధంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 22లక్షల ఇళ్లకు ఇంటికి రెండు డబ్బాల చొప్పున 44లక్షల డస్ట్‌బిన్లను అందజేసింది. దీని ద్వారా తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడానికి గాను ఈ డస్ట్బిన్లను పంపిణీ చేసింది. హైదరాబాద్ నగరంలో చేపడుతున్న స్వచ్ఛ కార్యక్రమాల వల్ల కేంద్ర స్వచ్ఛ భారత్ మిషన్ నిర్వహించిన 2017 స్వచ్ఛ సర్వేక్షణ్లో హైదరాబాద్ నగరం మెట్రో నగరాల్లో మొదటి స్థానంలో నిలువగా అన్ని నగరాల్లో 22వ స్థానంలో నిలిచింది.

29. 2,000 ఆటోటిప్పర్ల పంపిణీ..



హైదరాబాద్ నగరాన్ని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దడానికి గాను 2వేల ఆటో టిప్పర్లను అందించే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారం భించింది. డ్రైవర్ కమ్ ఓనర్ పద్ధతిలో ఈ ఆటో ట్రాలీలను నగరంలోని నిరుద్యోగ యు వతకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా అంద జేయడం జరిగింది.

30. బయోమెట్రిక్ హాజరు విధానం..

జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న 22వేల మంది పారిశుధ్య కార్మికుల హాజరును ఆధార్ నెంబర్లతో అనుసంధానించిన బయోమెట్రిక్ హాజరు సేకరణ విధానాన్ని జీహెచ్ఎంసీలో ప్రారంభించారు. ఈ బయోమెట్రిక్ హాజరు ప్రవేశపెట్టిన నుండి నెలకు సుమారు గా రూ. 4.22 కోట్ల రూపా యలు జీహెచ్ ఎంసీకి ఆదా అవుతున్నాయి.



31. అన్నపూర్ణ భోజన పథకం..

2014 మార్చిలో ప్రారంభమైన ఈ ఐదు రూపాయల అన్నపూర్ణ భోజన పథకం ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం 150 కేంద్రా లలో అమలు చేస్తున్నారు. ఈ 150 కేంద్రాల ద్వారా ప్రతి రోజు 40వేల మందికి పైగా కేవ లం ఐదురూపాయలకే 400 గ్రాముల అన్నం, 100గ్రాముల పప్పు, సాంబార్, పచ్చడి గల నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుంది.

32. అర్బన్ కమ్యునిటీ డెవలప్మెంట్..



నగరంలోని మహిళలు, యువకులు, వికలాంగులకు వివిధ విభాగాల్లో శిక్షణ, చైతన్యం కల్పించడం ద్వారా వారికి జీవనోపాధి కార్యక్ర మాల ఏర్పాటు, స్వయం సహాయక బృందా లు, టౌన్లేవల్, స్లమ్లేవల్ ఫెడరేషన్ల ఏర్పాటు ద్వారా పేదరికాన్ని పారద్రోలి ఆర్థికంగా బలపడటం ద్వారా ఆత్మస్థైర్యంతో జీవనం గడిపేందుకు అర్బన్ కమ్యునిటీ డెవలప్మెంట్ విభాగం కృషిచేస్తుంది. గ్రేటర్ హైదరాబాద్లో మొత్తం 43, 706స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేయగా 15నుండి 25 వరకు స్వయం సహాయక బృందాలను కలిపి స్లమ్‌లెవల్ ఫెడరేషన్లను ఏర్పాటు చేశారు.

ఆదివారం
31 | డిసెంబర్
2017
www.manamnews.com



మనం మార్గం



జాబ్ పాయింట్



ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్‌లో 460 ఖాళీలు

తమిళనాడులోని నైవేలీలో ఉన్న నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ (ఎన్ఎల్‌సీ) ఇండియా లిమిటెడ్.. 460 అప్రెంటీస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **పోస్టు:** అప్రెంటీస్ (టెక్నీషియన్/గ్రాడ్యుయేట్)
- **విభాగాలవారీ ఖాళీలు: టెక్నీషియన్:** మెకానికల్ ఇంజనీరింగ్ - 90, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ - 75, సివిల్ ఇంజనీరింగ్ - 25, ఇన్‌స్ట్రుమెంటేషన్ -10, కెమికల్ ఇంజనీరింగ్-10, మైనింగ్ ఇంజనీరింగ్ - 15, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్-15, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ -10
- **గ్రాడ్యుయేట్:** మెకానికల్ ఇంజనీరింగ్ - 65, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ - 65, సివిల్ ఇంజనీ రింగ్ -20, ఇన్‌స్ట్రుమెంటేషన్-10, కెమికల్ ఇం జనీరింగ్ -10, మైనింగ్ ఇంజనీరింగ్ - 15, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ - 15, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ - 10.
- **స్టైపెండ్:** టెక్నీషియన్ అప్రెంటీస్‌కు రూ.3,542. గ్రాడ్యుయేట్ అప్రెంటీస్‌కు రూ.4,984
- **అర్హతలు:** సంబంధిత విభాగాలను అనుసరించి కనీసం 55 శాతం (ఎస్సీ/ఎస్టీలకు 50 శాతం) మార్కులు/తత్సమాన గ్రేడ్‌తో ఇంజనీరింగ్ డిప్లొమా/ఇంజనీరింగ్ డిగ్రీ 2015 ఏప్రిల్ 1 లేదా ఆ తర్వాత ఉత్తీర్ణులై ఉండాలి.
- ఎంపిక: మార్కుల మెరిట్ ఆధారంగా
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు హార్డ్ కాపీ ప్రింటవుట్‌కు సంబంధిత ధ్రువపత్రాల నకళ్లు జత చేసి కవరులో ఉంచి 'ది డిప్యూటీ జనరల్ మేనేజర్, లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్, ఎన్ఎల్ సీ ఇండియా లిమిటెడ్, బ్లాక్ 20, నైవేలీ- 607 803, తమిళనాడు' చిరునామాకు గడువులోగా చేరేలా పంపాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 5, 2018
- **దరఖాస్తు హార్డ్‌కాపీ చేరడానికి చివరి తేదీ:** జనవరి 10, 2018
- వెబ్‌సైట్: **www.nlcindia.com**

ఇండియన్ నేవీలో సెయిలర్ పోస్టులు



ఇండియన్ నేవీ.. స్పోర్ట్స్ కోటా ఎంట్రీ-01/2018లో సెయిలర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు:** సెయిలర్
- **వేతనం:** శిక్షణలో స్టైపెండ్ రూ.14,600. కోర్సు విజయవంతంగా పూర్తయ్యాక రూ.21,700 -రూ.43,100 వేతన శ్రేణిలో నియమితులవుతారు.
- **అర్హతలు:** డైరెక్ట్ ఎంట్రీ పెట్టీ ఆఫీసర్‌కు ఇంటర్మీడి యెట్/తత్సమాన విద్యతోపాటు ఏదైనా క్రీడాంశంలో టీమ్ విభాగంలో అంతర్జాతీయ/జాతీయ/రాష్ట్ర /ఇంటర్ యూనివర్సిటీ స్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించి ఉండాలి. అలాగే ఏదైనా క్రీడాంశంలో వ్యక్తిగత విభాగంలో జాతీయ స్థాయి పోటీల్లో సీనియర్ కేటగిరీలో కనీసం 6వ స్థానం/జూనియర్ కేటగిరీలో కనీసం 3వ స్థానం/ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో కనీసం 3వ స్థానం పొంది ఉండాలి.
- **వయసు:** 17 - 22 ఏళ్లలోపు ఉండాలి.
- **సీనియర్ సెకండరీ రిక్రూట్‌మెంట్ (ఎస్ఎస్ఆర్):** ఇంటర్మీడియెట్/తత్సమాన విద్యతోపాటు ఏదైనా క్రీడాంశంలో అంతర్జాతీయ/జాతీయ/రాష్ట్ర/ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో ప్రాతినిధ్యం వహించి ఉండాలి.
- **వయసు:** 17-21 ఏళ్లలోపు ఉండాలి.
- **మెట్రిక్ రిక్రూట్స్ (ఎంఆర్):** పదో తరగతి లేదా తత్సమాన అర్హతతోపాటు ఏదైనా క్రీడాంశంలో అంతర్జాతీయ/జాతీయ/రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించి ఉండాలి.
- **వయసు:** 17-21 ఏళ్లలోపు ఉండాలి.
- **శారీరక ప్రమాణాలు:** ఎత్తు-157 సెం.మీ; ఛాతీ - తగినంత ఉండి గాలి పీల్చినప్పుడు కనీసం 5 సెం.మీ వ్యాకోచించగలగాలి. బరువు తగినంత ఉండాలి. అలాగే నేవీ నిబంధనల మేర తగిన శారీరక, మానసిక ఆరోగ్యం, దృష్టి సామర్థ్యం తదితర అర్హతలుండాలి. టాటూ (పచ్చబొట్లు) ఉండకూడదు.
- ఎంపిక: క్రీడాంశాల్లో ప్రతిభ, మెడికల్ స్టాండర్డ్స్ ఆధారంగా
- దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా
- దరఖాస్తు చేరడానికి చివరి తేదీ: జనవరి 15, 2018
- వెబ్‌సైట్: **www.joinindannavy.gov.in**

ఇండియన్ కోస్ట్‌గార్డ్‌లో నేవిక్ పోస్టులు

ఇండియన్ కోస్ట్‌గార్డ్.. నేవిక్ (జనరల్ డ్యూటీ) పోస్టులను 10+2 ఎంట్రీ-02/2019 బ్యాచ్ ద్వారా భర్తీ చేసేందుకు అర్హులైన పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు:** నేవిక్ (జనరల్ డ్యూటీ)
- **వేతనం:** రూ.21,700 +ఇతర అలవెన్సులు
- **అర్హతలు:** కనీసం 50 శాతం మార్కులతో ఇంట ర్మీడియెట్ (ఫిజిక్స్, మ్యాథ్స్ సబ్జెక్టుల్లో ఒక్కోదాని లో 50 శాతం మార్కులు పొంది ఉండాలి. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు, జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో ప్రథమ/ద్వితీయ/తృతీయ స్థానం పొందినవారికి మార్కుల్లో 5 శాతం సడలింపు ఉంటుంది) లేదా తత్సమానం.
- **వయసు:** 18-22 ఏళ్లలోపు ఉండాలి. ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీకి మూడేళ్లు గరిష్ట వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **శారీరక ప్రమాణాలు:** ఎత్తు - 157 సెం.మీ; ఛాతీ - గాలి పీల్చినప్పుడు కనీసం 5 సెం.మీ. వ్యాకోచించగలగాలి. బరువు - ఎత్తు, వయసుకు అనుగుణంగా ఉండాలి (10 శాతం ఎక్కువ/తక్కువ ఉన్నా పరిగణనలోకి తీసుకుంటారు). దృష్టి సామర్థ్యం -6/6, 6/9 ఉండాలి. పచ్చ బొట్లు (టాటూ) ఉండకూడదు.
- ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్ (పీఎఫ్‌టీ), మెడికల్ ఎగ్జామినేషన్.
- **రాత పరీక్ష విధానం:** దీన్ని ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు. ఇందులో ఇంటర్మీడియెట్ స్థాయిలోని మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లిష్ ప్రశ్నలతోపాటు జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, రీజనింగ్ నుంచి ప్రశ్నలు ఉంటాయి.
- **దేహదారుఢ్య పరీక్ష (ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్):** రాత పరీక్షలో నిర్దేశిత మార్కులతో ఉత్తీర్ణులైన అభ్యర్థు లను దేహదారుఢ్య పరీక్షకు ఎంపిక చేస్తారు. ఇందులో పరుగుపందెం-1.6 కి.మీ. దూరాన్ని 7 నిమిషాల్లో పరుగెత్తగలగాలి. అలాగే నిర్దేశిత సమ యానికి 20 స్క్వాటప్స్ (ఉఠక్ బైఠక్), 10 పుషప్స్ తీయగలగాలి.
- **మెడికల్ ఎగ్జామినేషన్:** రాతపరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఎంపిక చేసిన కేంద్రాల్లో మెడికల్ ఎగ్జామినేషన్ నిర్వహిస్తారు. అనంతరం మెరిట్ ఆధారంగా అభ్యర్థులను ఐఎన్ఎస్ చిల్కాలో శిక్షణకు ఎంపిక చేస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 2, 2018
- **వెబ్‌సైట్:** **www.indiancoastguard.gov.in**



ఐసీహెచ్ఆర్‌లో 80 ఖాళీలు

న్యూఢిల్లీలోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్ (ఐసీహెచ్ఆర్).. 2018-19 సంవత్సరానికి 80 జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **పోస్టు:** జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్)
- **ఖాళీలు:** 80
- **వ్యవధి:** రెండేళ్లు
- **ఫెలోషిప్:** రూ.17,600 దీంతోపాటు ఏడాదికి కాంటిన్‌జెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.16,500 ఇస్తారు.
- **అర్హతలు:** హిస్టరీ/హిస్టరీ అనుబంధ సబ్జెక్టుల్లో ఏదైనా యూనివర్సిటీలో పీహెచ్‌డీకి రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు అర్హులు.
- **ఎంపిక:** ప్రవేశపరీక్ష (ఎంట్రెన్స్ టెస్ట్)
- **ప్రవేశపరీక్ష విధానం:** ఇందులో ఎ, బి, సి అనే మూడు విభాగాలు ఉంటాయి. ఎ భాగం నుంచి 30 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఇస్తారు. ఒక్కోదానికి ఒక్కో మార్కు చొప్పున మొత్తం మార్కులు 30. బి భాగం నుంచి 12 షార్ట్ ఎస్సే ప్రశ్నలు ఇస్తారు. ఇందులో ఏవైనా 6 ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. ప్రతి ప్రశ్నకు 5 మార్కుల చొప్పున ఈ విభాగం గరిష్ట మార్కులు 30. సి భాగం నుంచి 6 లాంగ్ ఎస్సే ప్రశ్నలు ఇస్తారు. వీటిలో నుంచి ఏవైనా రెండు ప్రశ్నలు ఎంచుకుని ఒక్కోదానికి 500 పదాలకు తగ్గకుండా సమాధానం రాయాలి. ఒక్కో ప్రశ్నకు 20 మార్కుల చొప్పున ఈ విభాగం గరిష్ట మార్కులు 40. మొత్తం పరీక్షను 100 మార్కులకు నిర్వహిస్తారు.
- **పరీక్ష కేంద్రాలు:** న్యూఢిల్లీ, బెంగళూరు, గువహటి, పుణె
- **దరఖాస్తు రుసుం:** రూ.200. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు హార్డ్ కాపీ ప్రింట వుట్‌కు సంబంధిత ధ్రువ పత్రాల నకళ్లు, ఫొటోలు జజత చేసి 'మెంబర్ సెక్రటరీ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్, నెంబర్ 35, ఫిరోజ్‌షా రోడ్, న్యూఢిల్లీ-110001' చిరునామాకు గడువులోగా చేరేలా పంపాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 14, 2018
- **దరఖాస్తు హార్డ్‌కాపీ చేరడానికి చివరి తేదీ:** జనవరి 24, 2018
- వెబ్‌సైట్: **www.ichr.ac.in**

ఐటీబీపీలో 241 పోస్టులు

కేంద్ర హోంశాఖ పరిధిలోని ఇండో - టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ (ఐటీబీపీ)లో మోటార్ మెకానిక్ విభాగంలో ఖాళీగా ఉన్న 241 గ్రూప్ సి కేటగిరీ కొలువుల భర్తీకి అర్హులైన పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ ప్రకటన విడుదల చేసింది.

- **పోస్టులు -ఖాళీలు:** విభాగం: మోటార్ మెకానిక్: హెడ్ కానిస్టేబుల్-60 (అన్‌రిజర్వ్‌డ్ -23 , ఓబీసీ (ఎన్‌సీఎల్) -22, ఎస్సీ -12, ఎస్టీ - 3; కానిస్టేబుల్ - 181 (అన్ రిజర్వ్‌డ్ - 85, ఓబీసీ (ఎన్‌సీఎల్) - 48, ఎస్సీ-31, ఎస్టీ - 17)
- **వేతన శ్రేణి:** హెడ్ కానిస్టేబుల్ రూ.25,500 - రూ.81,100; కానిస్టేబుల్ - రూ.21,700 - రూ.69,100
- **అర్హతలు: హెడ్ కానిస్టేబుల్ పోస్టులకు:** ఇంటర్మీడియెట్ లేదా తత్సమానం. మోటార్ మెకానిక్‌లో సర్టిఫికెట్/ఐటీఐతోపాటు ఏదైనా వర్క్‌షాప్‌లో కనీసం మూడేళ్ల ప్రాక్టికల్ అనుభవం (లేదా) ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో మూడేళ్ల డిప్లొమా.
- **కానిస్టేబుల్ పోస్టులకు:** పదో తరగతి లేదా తత్సమానం. అలాగే సంబంధిత విభాగంలో ఐటీఐ సర్టిఫికెట్/ఏదైనా సంస్థలో మూడేళ్ల ఉద్యోగానుభవం.
- **వయసు:** దరఖాస్తు గడువు ముగిసేనాటికి 18-25 ఏళ్లలోపు ఉండాలి. రిజర్వేషన్ వర్తిస్తుంది.
- **శారీరక ప్రమాణాలు:** ఎస్టీ అభ్యర్థులకు ఎత్తు - 162.5 సెం.మీ., ఛాతీ 76 (సాధారణం), 81 సెం.మీ (గాలి పీల్చినప్పుడు). మిగిలిన అభ్యర్థులకు ఎత్తు - 170 సెం.మీ., ఛాతీ-80 సెం.మీ. (సాధారణం), 85 సెం.మీ. (గాలి పీల్చినప్పుడు) ఉండాలి. అన్ని కేటగిరీల అభ్యర్థుల ఎత్తు, వయసుకు అనుగుణంగా బరువు ఉండాలి. దీంతోపాటు తగిన దృష్టి సామర్థ్యం తప్పనిసరి. అలాగే టాటూ (పచ్చబొట్లు) ఉండకూడదు.
- **ఎంపిక:** ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ (పీఈటీ), ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్ (పీఎస్‌టీ), రాత పరీక్ష, ప్రాక్టికల్ (స్కిల్ టెస్ట్)
- **దేహదారుఢ్య పరీక్ష (ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్):** ఇందులో పరుగుపందెం 1.6 కి.మీ దూరాన్ని 7 నిమిషాల 30 సెకన్లలోపు పరుగెత్తాలి. అలాగే లాంగ్‌జంప్ 11 అడుగుల దూరాన్ని మూడు అవకాశాల్లో, హైజంప్ - మూడున్నర అడుగుల ఎత్తును మూడు అవకాశాల్లో అధిగమించగలగాలి.
- **ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్:** పీఈటీలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల శారీరక ప్రమాణాలు పరిశీలించి, నిబంధనల మేర ఉంటే రాత పరీక్షకు ఎంపిక చేస్తారు.
- **రాత పరీక్ష:** దీన్ని ఆబ్జెక్టివ్ విధానంలో ఓఎంఆర్ ఆధారంగా నిర్వహిస్తారు. మొత్తం 50 ప్రశ్నలు ఇస్తారు. ఇందులో జనరల్ నాలెడ్జ్ నుంచి 10, మ్యాథమెటిక్స్ నుంచి 5, హిందీ నుంచి 10, ఇంగ్లిష్ నుంచి 10, ట్రేడ్‌కు సంబంధించి 15 ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు చొప్పున మొత్తం గరిష్ట మార్కులు 50. హెడ్ కానిస్టేబుల్ పోస్టుల అభ్యర్థులకు ప్రశ్నలు ఇంటర్మీడియెట్ స్థాయిలో, కానిస్టేబుల్ అభ్యర్థులకు పదో తరగతి స్థాయిలో ఉంటాయి. పరీక్ష వ్యవధి గంట. ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీల్లో మాత్రమే ఉంటుంది.
- **ప్రాక్టికల్ (స్కిల్) టెస్ట్:** ఇందులో నాలుగు అంశాల నుంచి ప్రశ్నలు ఉంటాయి. వెహికల్ ఇన్‌స్పెక్షన్, ఐడెంటిఫికేషన్ ఆఫ్ ఫాల్ట్స్, రెక్టిఫికేషన్ ఆఫ్ డిఫెక్ట్స్ అంశాల్లో ఒక్కో దాన్నుంచి 15 చొప్పున 45 ప్రశ్నలు ఇస్తారు. మిగిలిన 5 ప్రశ్నలు హ్యాండ్లింగ్ ఆఫ్ టూల్స్ నుంచి ఉంటాయి. గరిష్ట మార్కులు 50. ఈ మార్కుల మెరిట్ ఆధారంగా అభ్యర్థులకు డీటెయిల్డ్ మెడికల్ ఎగ్జామినేషన్ నిర్వహించి తుది ఎంపిక చేస్తారు.
- **దరఖాస్తు రుసుం:** జనరల్/ఓబీసీ -రూ.100, ఎస్సీ/ఎస్టీ/మాజీ సైనికోద్యోగ కేటగిరీలకు ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభం:** జనవరి 2, 2018
- **వెబ్‌సైట్:** www.recruitment.itbpp olice.nic.in



సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడులో 66 ఖాళీలు

తమిళనాడులోని తిరువరూర్‌లో ఉన్న సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడు (సీయూటీఎన్).. 66 బోధన ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **పోస్టులు - ఖాళీలు:** ప్రొఫెసర్ 13, అసోసియేట్ ప్రొఫెసర్ - 30, అసిస్టెంట్ ప్రొఫెసర్ - 23
- **సబ్జెక్టులు:** అప్లైడ్ సైకాలజీ, కెమిస్ట్రీ, కామర్స్, కంప్యూటర్ సైన్స్, ఎకనామిక్స్, ఎడ్యుకేషన్, ఇంగ్లిష్, ఎపిడిమియాలజీ అండ్ పబ్లిక్ హెల్త్, జాగ్రఫీ, హిందీ, హిస్టరీ, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, లైఫ్ సైన్సెస్, మేనేజ్‌మెంట్, మెటీరియల్ సైన్స్, మ్యాథమెటిక్స్, మీడియా అండ్ మాస్ కమ్యూనికేషన్, మైక్రోబయాలజీ, మ్యూజిక్ అండ్ ఫైన్‌ఆర్ట్స్, ఫిజిక్స్, సోషల్ వర్క్, తమిళం
- **అర్హతలు:** సంబంధిత పోస్టులు, సబ్జెక్టులను బట్టి పీహెచ్‌డీ/మాస్టర్ డిగ్రీ లేదా తత్సమానం. నిబంధనల మేరకు బోధనానుభవం, జర్నల్స్ ప్రచురణ, మార్కుల శాతం, నెట్/స్లెట్/సెట్, అకడమిక్ రికార్డు తదితర అర్హతలుండాలి.
- **వేతన శ్రేణి:** ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులకు రూ.37400 - రూ.67,000, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు రూ.15,600-రూ39,100
- **ఎంపిక:** అకడమిక్ రికార్డ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు రుసుం:** రూ.750 (జనరల్/ఓబీసీ); రూ.500 (ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు)
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** జనవరి 22, 2018
- **వెబ్‌సైట్:** www.cutn.nic.in

ఇర్కాన్‌లో 59 ఖాళీలు

ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వివిధ విభాగాల్లో 59 ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **పోస్టులు - ఖాళీలు:** జాయింట్ జనరల్ మేనేజర్ (జేజీఎం) -1 (మెకానికల్), డిప్యూటీ జనరల్ మేనేజర్ (డీజీఎం)-2 (ఎలక్ట్రికల్), ఏఈ-20 (ఎలక్ట్రికల్ 15, ఎస్ అండ్ టీ-5), జూనియర్ ఇంజనీర్ (జేఈ) - 32 (ఎలక్ట్రికల్ - 20, ఎస్ అండ్ టీ - 10, ఎస్ అండ్ టీ డిజైన్ -2), మేనేజర్ - 4 (ఎస్ అండ్ టీ-3, ఎస్ అండ్ టీ డిజైన్-1)
- **అర్హతలు:** సంబంధిత పోస్టులు, విభాగాలను బట్టి కనీసం 60 శాతం మార్కులతో బీఈ/బీటెక్/ఎంఈ /ఎంటెక్/ఇంజనీరింగ్/డిప్లొమా. అలాగే నిబంధనల మేర ఉద్యోగానుభవం.
- **వయసు:** 2017, డిసెంబర్ 1 నాటికి జేజీఎంకు 50 ఏళ్లు, డీజీఎం - 45 ఏళ్లు, మేనేజర్-41 ఏళ్లు, ఏఈ, జేఈ పోస్టులకు 30 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్లు వర్తిస్తాయి.
- **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా
- **దరఖాస్తు రుసుం:** జనరల్/ఓబీసీలకు రూ.1000, రూ.250 (ఎస్సీ/ఎస్టీ/మాజీ సైనికోద్యోగ)
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** జనవరి 5, 2018
- **వెబ్‌సైట్:** www.ircon.org

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్‌లో 41 ఖాళీలు

నోయిడాలోని నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (ఎన్ఎఫ్ఎల్).. 41 మేనేజ్‌మెంట్ ట్రైనీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **పోస్టు:** మేనేజ్‌మెంట్ ట్రైనీ (ఎంటీ)
- **వేతన శ్రేణి:** రూ.16,400 - రూ.40,500
- **విభాగాలవారీ ఖాళీలు:** కెమికల్ - 25, మెకానికల్ - 10, ఎలక్ట్రికల్ - 6
- **అర్హతలు:** కెమికల్/మెకానికల్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో కనీసం 60 శాతం మార్కుల (ఎస్సీ/ఎస్టీలకు 50 శాతం)తో బీఈ/బీటెక్‌తోపాటు సంబంధిత విభాగంలో గేట్-2016 ఉత్తీర్ణులై ఉండి స్కోర్ కార్డ్ ఉండాలి.
- **వయసు:** 2017, డిసెంబర్ 31 నాటికి 27 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్లు వర్తిస్తాయి.
- **ఎంపిక:** గేట్-2016 స్కోర్, ఇంటర్వ్యూ ఆధారంగా
- **దరఖాస్తు రుసుం:** రూ.700, ఎస్సీ, ఎస్టీ, మాజీ సైనికోద్యోగ, దివ్యాంగులకు ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
- **దరఖాస్తులకు చివరి తేది:** జనవరి 18, 2018
- **వెబ్‌సైట్:** www.nationalfertilizers.com

హాల్‌లో 70 ఖాళీలు

ఒడిశాలోని కోరాపుట్‌లో ఉన్న హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్).. డివిజన్ 70 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టులు:** టెక్నికల్ ఆపరేటర్-68, పారామెడికల్ స్టాఫ్ -2
- **విభాగాలవారీ ఖాళీలు:**
  టెక్నికల్ ఆపరేటర్: ఫిట్టింగ్-22, వెల్డింగ్-16, గ్రైండింగ్-5, టర్నింగ్-5, మౌల్డింగ్-18, మిల్లింగ్-2
  పారామెడికల్: ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్-1, డెంటల్ హైజినిస్ట్-1
- **అర్హతలు:** టెక్నికల్ ఆపరేటర్ పోస్టులకు పదో తరగతితోపాటు సంబంధిత ట్రేడ్ విభాగంలో ఐటీఐ (ఎన్‌టీసీ)+ఎన్ఏసీ లేదా పదోతరగతితోపాటు నేరుగా ఎన్ఏసీ సర్టిఫికెట్, పారామెడికల్ స్టాఫ్ పోస్టులకు ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ సబ్జెక్టులతో ఇంటర్మీడియెట్ లేదా తత్సమానంతోపాటు ఆపరేషన్ థియేటర్ టెక్నాలజీ/డెంటల్ సర్జరీలో మూడేళ్ల/నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీ.
- **వయసు:** 2017 డిసెంబర్ 15 నాటికి 28 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్లు వర్తిస్తాయి.
- **వేతనం:** టెక్నికల్ ఆపరేటర్స్- రూ.15,910; పారామెడికల్ స్టాఫ్- రూ.16,820
- **ఎంపిక:** రాత పరీక్ష
- **రాత పరీక్ష విధానం:** దీన్ని ఆబ్జెక్టివ్ విధానంలో మల్టిపుల్ చాయిస్ విధానంలో నిర్వహిస్తారు. ప్రశ్నపత్రంలో మూడు విభాగాలు ఉంటాయి. పార్ట్-1లో జనరల్ అవేర్‌నెస్ నుంచి 20, పార్ట్-2లో ఇంగ్లిష్ అండ్ రీజనింగ్ నుంచి 40, పార్ట్-3లో సంబంధిత విభాగం నుంచి 100 చొప్పున మొత్తం 160 ప్రశ్నలు ఉంటాయి. ప్రతి సరైన సమాధానానికి ఒక మార్కు కేటాయిస్తారు. రుణాత్మక మార్కులు లేవు.
- **దరఖాస్తు రుసుం:** రూ.200, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** జనవరి 8, 2018
- **వెబ్‌సైట్:** www.hal-india.com

నాలా నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి



మున్సిపల్ ఏసీపీకి వినతిపత్రం ఇస్తున్న సబీహాబేగం

కూకట్‌పల్లి, డిసెంబర్ 30, మనం న్యూస్: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సున్నం చెరువు నాలా విస్తరణలో భాగంగా ఇళ్ల కోల్పోతున్న వారికి పునరావాసం కల్పించాలని స్థానిక కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్ కోరారు. ఈ మేరకు శనివారం ఆమె జీహెచ్ఎంసీ ఏసీపీ మల్లికా ర్జునరావుని కలిసి వినతిపత్రం అందజేశారు. నాలా విస్తరణ కారణంగా సఫ్దర్‌నగర్‌లోని అనేక మంది ఇళ్లను కోల్పోతున్నారని పేర్కొన్నారు. నిర్వాసితులకు ప్రత్యామ్నాయం చూపిస్తామని వారికి హామీ ఇచ్చామని తెలిపారు. ఇందుకు అనుగుణంగా వెంటనే అధికారులు చర్యలు తీసుకో వాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్



రోడ్డు పనులను పరిశీలిస్తున్న నవతారెడ్డి

చందానగర్, డిసెంబర్ 30, మనం న్యూస్: చందానగర్ డివిజన్ విద్యానగర్‌లో చేపట్టిన బీటీ రోడ్డు పనులను చందానగర్ డివిజన్ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో పలు చోట్ల గత వర్షాల వల్ల గుంతలమయంగా మారిన రోడ్లను మరమత్తులు చేయిస్తున్నామని తెలిపారు. ఏ ప్రాంతంలో ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకు రావాలని ఆమె కోరారు. పనులను ప్రజలకు ఇబ్బందులు లేకుండా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, సుధాకర్, నీలకంఠరెడ్డి, పోచయ్య, కృష్ణారెడ్డి, ముఖర్జీ తదితరులు పాల్గొన్నారు.

అపార్ట్‌మెంట్ వాసులతో కాఫీ విత్ కార్పొరేటర్



కాఫీ విత్ కార్పొరేటర్‌లో పాల్గొన్న నవతారెడ్డి

చందానగర్, డిసెంబర్ 30, మనం న్యూస్: కాఫీ విత్ కార్పొరేటర్ కార్యక్రమంలో భాగంగా చందానగర్ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి శనివారం డివిజన్ పరిధిలోని శిల్ప ఎన్‌క్లేవ్ కాలనీ, ఫార్చ్యూన్ నెస్ట్ అపార్ట్‌మెంట్ వాసులతో కలిసి కాఫీ తాగుతూ వారి సమస్యలు తెలుసు కున్నారు. రోడ్డు, డ్రైనేజీ, త్రాగునీరు సమస్యలు తీరాయని తెలిపారు. శిల్ప ఎన్‌క్లేవ్ రహదారి దగ్గర ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని, ముఖ్యంగా గౌతమినగర్‌లో ప్రతివారం నిర్వహించే సంత కారణంగా వాహణదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు తెలిపారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళినా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. సమస్యను అధికారులతో చర్చించి త్వరలో పరిష్కరిస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, ఆనంద్, ప్రేమ్‌కుమార్, రవితేజ, చైతన్య, రాజేష్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు కృషి

- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

గచ్చిబౌలి, డిసెంబర్ 30, మనం న్యూస్: శేరిలి ంగంపల్లి నియోజకవర్గంలో మౌలిక వసతులు కల్పి ంచటం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని క్రాంతివనం, ప్రేమ్ నగర్, గౌతమి ఎన్‌క్లేవ్, 8వ బెటాలియన్, శ్రీరామ్ నగర్, పత్రికానగర్, గఫూర్‌నగర్‌లో రూ. 3.60 కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శనివారం కార్పొరేటర్ షేక్ హమీద్‌పటేల్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల లో ఇప్పటికే రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ సరఫ రా వంటి ప్రాథమిక సదుపాయాలు కల్పించి నట్టు తెలిపారు. అన్ని రంగాల్లో నియోజకవ ర్గాన్ని అగ్రభాగంలో నిలపటానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నా రు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఎవరికి ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కొండాపూర్ డివిజన్ అభివృద్ధి కోసం ప్ర త్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్టు ఎమ్మెల్యే స్ప ష్టం చేశారు. కార్యక్రమంలో ఈఈ సుదర్శ న్, డీఈ కిష్టప్ప, ఏఈ శ్రీనివాస్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్, కృష్ణ, గ్రంథాలయ డైరెక్ట ర్ గణేష్ ముది రాజ్, వార్డు సభ్యులు జంగంగౌడ్, నర్సింహాసాగ ర్, రూపారెడ్డి, గౌరి, టీఆర్ఎస్ నాయకులు సంజీ వరెడ్డి, రాజుయాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాస్, శ్రీనివాస్‌చౌదరి, నర్సింహగౌడ్, తిరుపతి, గణపతి, భాస్కర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, రవిశంకర్, రమేష్,శ్రీనివాసరావు,శ్రీధర్, శ్రావణ్ పాల్గొన్నారు.



శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, హమీద్‌పటేల్

ఫతేనగర్‌లో కేరళ భక్తుల అయ్యప్ప పూజలు



పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ పండాల

బాలానగర్, డిసెంబర్ 30, మనం న్యూస్: ఫతే నగర్‌లోని అయ్యప్ప స్వామి భక్తులు అయ్యప్ప మం డల పూజలను అత్యంత వైభవంగా నిర్వహిం చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక కార్పొ రేటర్ పండాల సతీష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. ఆర్.సాగర్‌రావు, ఎం.జగ న్, ఆర్.కె.బద్రిశంకర్ పాల్గొన్నారు.

ఫుట్‌పాత్ పనులు ప్రారంభం

ఫతేనగర్‌లో చేపట్టిన ఫుట్‌పాత్ నిర్మాణ పనుల ను శనివారం కార్పొరేటర్ సతీష్‌గౌడ్ డీఈ రాజుతో కలిసి ప్రారంభించారు. ఏఈ గంగాధర్, సాయికిరణ్, శశి పాల్గొన్నారు.

ఇందిరాగాంధీపురంలో చెక్కుల పంపిణీ

ఇందిరాగాంధీపురంలో షాదీముబారక్ చెక్కుల ను శనివారం కార్పొరేటర్ సతీష్‌గౌడ్ లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో అఫ్జల్, గౌస్, ఇమ్రాన్, రాజేష్, రాజు, ఎల్.లక్ష్మణ్, వెంకటేశ్వరనాయుడు, శివకుమార్ పాల్గొన్నారు.

డివిజన్ సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్

కూకట్‌పల్లి, డిసెంబర్ 30, మనం న్యూస్: డివి జన్‌లోని సమస్యల పరిష్కారం కోసం దశల వారీగా కృషి చేస్తున్నట్టు హైదర్‌నగర్ డివిజన్ కార్పొ రేటర్ జానకిరామరాజు పేర్కొన్నారు. స్వాగత్ గ్రాం డ్ నుంచి శ్రీరామ్‌నగర్ నాలా వరకు రూ. 50 లక్షల వ్యయంతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను శనివారం ఆయన పరిశీలించారు. స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేప డుతున్నట్టు తెలిపారు. ఏఈ వేమునాయక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, టీఆర్ఎస్ నాయకులు ఖాద ర్, రవి, పీవీరావు, చందునాయక్‌ప పాల్గొన్నారు.



పనులను పర్యవేక్షిస్తున్న జానకిరామరాజు

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన అవసరం

జీడిమెట్ల, డిసెంబర్ 30, మనం న్యూస్: ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అనేక అంశాలపై అవగాహన అవసరమని మల్టీపర్పస్ అవేర్‌నెస్ సొసైటీ అధ్యక్షుడు బోడ నాగేశ్వరరావు పేర్కొన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ఎస్ఎండీ ఇంజినీరింగ్‌లో ఏర్పాటు చేసిన సోప్ అండ్ డిటర్జెంట్ తయారీ శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయంగా పరిశ్ర మలు స్థాపించటం వల్ల స్వయం ఉపాధితో పాటు ఇతరులకు కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించే ఆస్కారం ఉంటుందన్నారు. ఏ పరిశ్రమలను స్థాపిం చాలన్నా ముందుగా మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ని గుర్తించాలని సూచించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభు త్వాలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సాహిం చటం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నా యని తెలిపారు. ఆయా పథకాల గురించి తెలుసు కుంటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొ న్నారు. ప్రస్తుతం ఫుడ్, ఫార్మ, ఆగ్రో ఆధారిత పరి శ్రమలకు బాగా డిమాండ్ ఉందని తెలిపారు. కార్య క్రమంలో రమేష్, ఎ.అజయ్‌కుమార్ పాల్గొన్నారు.



శిక్షణ నిర్వహించిన దృశ్యం

ఆస్తి పన్ను నేడు చెల్లింపునకు అవకాశం

ఉప్పల్ జోన్ ,డిసెంబర్ 30 (మనం న్యూస్) :ఉప్పల్ సర్కిల్ పరిధిలో ఆస్తి పన్ను చెల్లింపు దారులు నేడు ఉప్పల్ జీహెచ్ఎంసి కార్యాలయంలో సిటిజన్ సర్వీస్ సెంటర్ ఉదయం 10గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు తమ ట్యాక్సులను చెల్లించవచ్చని డిసి యాదగిరి రావు ఒక ప్రకటన లో తెలిపారు. కార్యాలయంలో ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్, బి ల్ కలెక్టర్లు అందుబాటులో ఉంటారని, ఈ అవకా శాన్ని వినియోగించుకోవాలన్నారు.

బాలానగర్‌లో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న కాండూరి

బాలానగర్, డిసెంబర్ 30, మనం న్యూస్: బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్‌గూడలో శనివారం స్థానిక కార్పొరేటర్ కాండూరి నరేం ద్రాచార్య కళ్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. పేదల సంక్షేమం కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఇందు లో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా పేద యువతులకు నేరుగా లబ్ది చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగ ం చేసుకోవాలని సూచించారు.

కెపిహెచ్‌బికాలనీ డివిజన్‌లో మందడి పర్యటన



కాలనీవాసులతో మాట్లాడుతున్న మందడి

కెపిహెచ్‌బికాలనీ, డిసెంబర్ 30, మనం న్యూస్: కెపిహెచ్‌బికాలనీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు శనివారం నాలుగో ఫేజ్ ఎంఐజీ బ్లాక్స్‌లో పర్యటించారు. స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాగునీటిలో డ్రైనేజీ నీరు కలిసి వస్తుందని మహిళలు పేర్కొ న్నారు. దీనివల్ల అనారోగ్యాల పాలవుతున్నాయని వాపోయారు. వెంటనే వాటర్‌వర్క్స్ అధికారుల తో మాట్లాడిన మందడి సమస్యను పరిష్కరిం చాలని ఆదేశించారు. డ్రైనేజీ, వీధి దీపా ల సమ స్యలను కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఆయా సమస్యల పరిష్కారం కో సం వెంటనే చర్యలు తీసుకుంటానని ఆయన తెలి పారు. వాటర్‌వర్క్స్ మేనేజర్ త్రినాథ్, టీడీ పీ నాయకులు జాస్తి శ్రీధర్, నాని, హరిబాబు, శ్రీను, శరత్, శ్రీనివాసరాజు, సత్తార్, మణి, లత, ఇందిర, సుజాత, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

దశల వారీగా అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే కనకారెడ్డి

అల్వాల్, డిసెంబర్ 30, మనంన్యూస్ : దశల వారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని మల్కాజిగిరి ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి అన్నారు. శనివారం వెంకటాపురం డివిజన్‌లోని సత్య సాయి కాలనీలో ఆయన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... లక్షలాది రూపాయులు వెచ్చించి అభివృద్ధి పనులు వెచ్చిస్తున్నామని, ఈ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించా లన్నారు. మౌలిక వసతుల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి పనులను త్వరతిగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తెస్తామని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని కాలనీలు, బస్తీలలో సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ లక్ష్మి, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకట్రావ్, వార్డు, ఏరియా కమిటీల సభ్యులు టీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



యుజీడీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కనకారెడ్డి

2న మౌలాలిలో ఉచిత మెగా వైద్య శిబిరం

మేడ్చల్, డిసెంబర్ 30, మనంన్యూస్ : అన్ని సాదారణ వ్యాధులకు సంబంధించి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైనార్టీ నేత ఇమ్మద్ మక్‌సూసీ కోరారు. ఈ మేరకు శనివారం ఆయన బాగ్ హైదర్ నగర్‌లో విలేకరులతో మాట్లాడుతూ... జనవరి 2న తేదిన కిమ్స్ బీబీ ఆసుపత్రి వారి సహకారంతో మౌలాలి చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. జనవరి 2న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ వైద్య శిబిరం కొనసాగుతుందని వెల్లడించారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, కీళ్ల నొప్పులు, బీఎంఊ, బరువు తగ్గుదల, సాధారణ వ్యాధులకు సంబంధించిన పలు రకాల చికిత్సలకు ఉచిత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందచేయనున్నట్లు చెప్పారు. ఇతర వివరాల కోసం 9000377199, .8686264882 ఫోన్ నెంబర్‌లలో తమను సంప్రదించాలని ఆయన కోరారు.

వాచ్‌మెన్ కార్మిక యూనియన్ నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన నాయకులు

ఏఎస్‌రావునగర్, డిసెంబర్ 30, మనంన్యూస్ : సైనిక్ పురి చౌరస్తా లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాం వద్ద శుక్రవారం సాయంత్రం తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ రంగాల కార్మిక ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో రూపోందించిన వాచ్‌మెన్ కార్మిక యూనియన్ నూతన సంవత్సరం (2018) క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ఛైర్మన్ చిన్నారావు, ప్రధాన కార్యదర్శి మల్లేష్‌వంశరాజ్ , వి. శ్రీనివాస్ రావు , ఉప్పల్ నియోజకవర్గం ఛైర్మన్ భద్రగామ ఆంజనేయులు నాయి, వాచ్‌మెన్ కార్మిక యూనియన్ అధ్యక్షుడు అరెకంటి కురుమయ్యలు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వాచ్‌మెన్ కార్మికులను ప్రభుత్వం గుర్తించాలని , అదే విధంగా భవన యజమానుల కూడా వారి సమస్యల పరిష్కారం చేయాలని కోరారు. వాచ్‌మెన్‌లకు కూడా ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావ్, కృష్ణ, మురళీ, సోమయ్య, రాజయ్య, కోటయ్య, నరసింహ, బాలయ్య, వెంకటయ్య, నాగయ్య, సత్యనారాయణ, మల్లేష్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉప్పల్‌లో టి మాస్ ఫోరమ్ ఆవిర్భావ సభ

ఉప్పల్ జోన్, డిసెంబర్ 30 (మనం న్యూస్) : తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక టి మాస్ ఫోరమ్ అవిర్భావ సభ నేడు ఉదయం 10 గంటలకు హెచ్‌పి పెట్రోల్ బంక్ ఎదురుగా చిల్కానగర్‌లోని నోవా బాంక్వేట్ హాల్ అవిర్భావ సభ జరుగనున్నట్లు ఈ ఆవిర్భా సభకు ప్రోఫేసర్ కంచె ఐలయ్య రానున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మారపాక సాయిలు, ఎమ్మార్పీఎస్ మెడ్చల్‌జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లం లక్ష్మణ్ మాదిగ, సిఎన్‌టియు మెడ్చల్ జిల్లా నాయకులు జె.వెంకన్నలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీలు ఎదుర్కోంటున్న సమస్యలు వారికి అందాల్సిన రిజర్వేషన్ల సమస్యపై ప్రభుత్వం పై పోరాటం చేసేందుకు ఆయా సంఘాల నాయకులు, ఆయా కమ్యూనిటీలు అంతా ఏకమై ప్రభుత్వంపై పోరాటం చేసి రాజ్యాంగ బద్దంగా తమకు రావాల్సిన రిజర్వేషన్లను అమలు చేసుకునేందుకు ప్రతి ఒక్కరు నడుం భిగించాలన్నారు.

పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

ఉప్పల్ జోన్, డిసెంబర్ 30 (మనం న్యూస్) : టెండర్ పిలిచి మోసం చేస్తున్న గీత పారిశ్రామిక సహకార సంఘం ఉప్పల్ అధ్యక్షుడిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని గీతా పారిశ్రామిక సంఘం ప్రధాన కార్యదర్శి బజారు రామరాజ్ గౌడ్ ,కృష్ణాగౌడ్‌లు ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఉప్పల్ గీతా పారిశ్రామిక సహకార సంఘం సభ్యులదరి తరపున పట్టణంలోని భరత్ నగర్ , చిల్కానగర్ అనుబంద దుకాణాలకు ప్రతి సంవత్సరం టెండర్‌కు పిలుస్తారని ,ఇదే క్రమంలో 1-10-2017నుండి 30-9-2019వరకు టెండర్ రెండేళ్ల వరకు దక్కించుకున్నారన్నారు. కాగా టెండర్‌ను నెలకు 6 లక్షల 75వేల రూపాయలకు ప్రతి నెల సొసైటికి చెల్లించే విదంగా ఒప్పందం మేరకు టెండర్‌ను బజారు కృష్ణాగౌడ్ దక్కించుకున్నారు. ఒప్పందం మేరకు ఒక్క నెల డబ్బులు చెల్లించాడు కాని ఇప్పటి వరకు డబ్బులు చెల్లించక పోవడం శోచనీయమన్నారు. సొసైటి సభ్యులంతా ఏకమై డబ్బులు ఎందుకు చెల్లిస్తలేవని అడిగితే తాను నెలకు 4లక్షలుమాత్రమే చెల్లిస్తానని బుకాయిస్తున్నాడన్నారు. సొసైటి సభ్యుల్లో అంతా నిరుపేద కుటుంబాలకు చెందినవారైనందున వారు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. టెండర్ కాంట్రాక్టర్ కృష్ణాగౌడ్‌తో సంఘం అధ్యక్షుడు బింగి భిక్షపతి గౌడ్ కుమ్మకై న్యాయం చేయకుండా సభ్యులను మోసం చేస్తున్నారని ఈ విషయంపై ఎక్సైజ్ ఉన్నతాధికారులు చొరవ తీసుకొని అతనిపై చర్యలు తీసుకొని సొసైటి సభ్యులకు తగు న్యాయం చేయాలని సొసైటి సభ్యులు ఎక్సైజ్ అధికారులను కోరుతున్నారు. ఈ విషయమై ఉప్పల్ ఎక్సైజ్ అధికారులకు,మెడ్చల్ ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రాలు అందజేసినట్లు వారు ఇచ్చిన ప్రకటనలో పేర్కోన్నారు.

భార్య మృతితో మనస్తాపం చెంది భర్త ఆత్మహత్య

ఉప్పల్ జోన్,(మేడిపల్లి) డిసెంబర్ 30 (మనం న్యూస్) : భార్య మృతి చెందిందని ఓ వ్యక్తి మనస్థాపం చెంది ఇంట్లో ఎవరులేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన సంఘటన వివరాల ప్రకారం ఫీర్జాధిగూడా చెన్నారెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న గజవాడ ప్రభాకర్ (53)లు. కిరాణం వ్యాపారి. కాగా ఇతని భార్య గత నాలుగు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. అప్పటి నుంచి మనస్థాపం చెందిన ప్రభాకర్ తన ఇంట్లోని బెడ్ రూంలో గల ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందాడు. కాగా తన నాన్న ఎంతకు లెవకపోవడంతో ఇంటి తలుపులు తెరిచి చూసే సరికి ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందినట్లు మృతుడి కుమారుడు శ్రీకాంత్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని శవ పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం సికిందారాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు మేడిపల్లి పోలీసులు తెలిపారు.

అనుమానాస్పదంగా యువకుడి మృతి

హిమాయత్‌నగర్,డిసెంబర్,30,మనం న్యూస్: అనుమానాస్పదంగా ఓ యువకుడు టెల్‌పై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నారాయణ డూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటనపై ఎస్సై దయాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సాకు చెందిన లాచయ్య పాత్ర(17) నారాయ ణగూడలోని తాజ్‌మహల్ టెల్‌లో స్వీపర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం తోటి వర్కర్స్‌తో కలసి మాట్లాడుతూ అకస్మాత్తుగా రెండవ అంతస్తు నుంచి కింద పడ్డాడు, వెంటనే టెల్ యాజమాన్యం గాంధీ ఆసుపత్రికి తరలించగా రాత్రి 10.30 గంటలకు మృతి చెందినట్లు తెలిపారు.

నగరపంచాయితీ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు

హయత్‌నగర్, డిసెంబర్ 30, మనంన్యూస్:పెద్ద అంబర్‌పేట నగర పంచాయితీ కార్యాలయంలో శనివారం కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ ఈధమ్మల ధనలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఇట్టి సమావేశంలో ఎజెండా అంశములు చర్చించి ఆమోదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ కమిషనర్ డి.జగన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నగరపంచాయితీలో స్వచ్ఛ సర్వేక్షన్-2018 కార్యక్రమం, అమలు చేయుటకు చేపట్టవలసిన చర్యల గురించి తెలిపారు.

దళిత యువకులపై బద్రీ బార్ గూండాగిరి

- నిర్లక్ష్యంపై ప్రశ్నిస్తే పిడిగుద్దులు
- ప్రణాపాయ స్థితిలో చిన్నారావు
- పోలీసుల మీనవేషాల వెనుక మతలబు ఏమిటో
- బార్‌యాజమాన్యంతో ప్రాణహాని ఉంది బాధిత కుటుంభీకులు
- బార్‌లోని సిసి కెమెరాలను పరిశీస్తే నిజం తేటతెల్లమవుతుంది



గాయాలకు గురైన చిన్నారావు

మేడ్చల్/జవహర్‌నగర్, డిసెంబర్30, మనం న్యూస్ : జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాప్రా సాకేట్ జమ్మిగడ్డ వద్ద ఉన్న బద్రిబార్ ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. మద్యం సేవించడానికి వచ్చిన వారు ఎవరైనా బార్ యాజమాన్యం చేస్తున్న నిర్లక్ష్య వైఖరిపై అడితే బార్‌కు చెందిన యువకులు వారిపై పిడిగుద్దులు కురిపిస్తు రౌడియిజానికి పాల్పడుతున్న సంఘటనలు కొక్కోలలు. బార్‌కు వస్తున్న వారిపై రోజు రోజుకు వీరి ఆగడాలు పెరిగిపోతూ అడ్డుఅదుపు లేకుండా పోయింది. ఈ తరహాలోనే శుక్రవారం రాత్రి ఓ దళిత యువకుడు చిన్నారువుతో పాటు వచ్చిన తన సహచర ఇద్దరు స్నేహితుడు వెంకట్‌చారి అక్కడ ఉన్న బార్ యాజమాన్యపు వ్యక్తులు ఇష్టమోచ్చినట్లు కొట్టినట్లు బాదితుడు ఆవేధన వ్యక్తం చేశారు. దీంతో తీవ్రగాయాలపాలైన చిన్నా రావును స్థానిక ఆసుపత్రికి తరలించగా అక్కడ చూసిన డాక్టర్లు పరిస్థితి విషమంగా ఉందని వెంటనే పెద్దాసుపత్రికి తీసుకెల్లాలని చెప్పడంతో నగరంలోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై బాధిత కుటుంబీకులు జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో దాడి జరిగిన సంఘటనతో పాటు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసుకోవాలని బాధితులు పేర్కొన్నట్లు వివరించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నింధితులను అరెస్టు చేయడం లేదని, దీంతో బార్‌యాజమాన్యం కేసును రాజీ కుదుర్చుకోవాలని భయ బ్రాంతులకు గురిచేస్తున్నట్లు బాధిత కుటుం బ సభ్యులు పేర్కొంటున్నారు. బార్‌యాజమాన్యం వారు మేము నెలనెలకు పోలీసులకు మామూలు ఇస్తామని మీరు కేసు పెట్టినా మాకు ఏమి కాదని మీరు నన్ను ఏమీ చేయలేరని కేసు రాజీ కాకుంటే మీ అంతు చూస్తానని తీవ్ర పదజాలంతో బెదిరింపులకు గురిచేస్తున్నారని, మాకు బార్‌యాజ మాన్యం నుంచి ప్రాణహాని ఉంద ని, రక్షణ కల్పించాలని బాది తు కుటుం బీకులు మో రపెట్టుకంటున్నట్లు మీడియాకు వివ రించా రు. గతంలో కూడా బార్‌యాజమాన్యం యువకులపై ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడిన సంఘటనలు కొక్కోలుగా ఉన్నాయని సంబంధిత బాదితులు బయపడి పోలీస్ స్టేషన్‌కు వెల్లకపోవడంతో వీరి ఆగడాలకు అడ్డుఅదుపు లేకుండా పోయిందని ప్రజలు పేర్కొనడం సోచ్ఛనీయం. బార్‌వద్ద గల సిసి కెమెరాలను పరిశీస్తే బద్రిబార్ యాజమాన్యం చేస్తున్న దౌర్జన్య కాంఢ బయటజడే అవకాశం ఉందని బాధిత కుటుంభీకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు బార్‌యాజమాన్యంపై చర్యలు తీసుకుంటారో లేదో వేచిచూడాలి.



సమాజంలో వికలాంగులందరిని ఆదరించి

అభిమానించాలి

తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి (టివిహెచ్ఎస్ఎస్)అధ్యక్షుడు బండ జగన్

ఉప్పల్ జోన్, డిసెంబర్ 30 (మనం న్యూస్) :– వికలాంగులను సమాజంలోప్రతి ఒక్కరు ఆదరించి వారికి చేయూత నిచ్చి వారికి మనోధైర్యాన్ని అందజేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి (టివిహెచ్ఎస్ఎస్)అధ్యక్షుడు బండ జగన్ అన్నారు. తాళ్లబస్తీ,కవాడి గూడా కమ్యూనిటి హాల్‌లో థామస్ ఇంటర్నేషనల్ ఫోటో జర్నలిస్టు డిసబ్లేడ్ సైంటిస్టు అయిన బండ జగన్ వికలాంగులకు శనివారం బ్లాంకెట్స్‌ను అందజేశారు. జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వికలాంగులకు ఆయన బ్లాంకెట్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది అధిక సంపన్నులు ఉన్నా ఇలాంటి వికలాంగులను అదరించే వారు తక్కువ



య్యారని, సమాజంలో ప్రతి ఒక్కరికి అన్ని అవయవాలు సక్రమంగా ఉన్న వారు ఎదో విదంగా బ్రతుకుతారు కాని ఇలాంటి వికలాంగులు జీవన శైలి ఇబ్బంది కరంగా ఉంటుందని అందుకు గాని ప్రతి ఒక్కరు వారిని చీదరించుకోకుండా వారిని సమాజంలో మంచిగా గౌరవించాలన్నారు. వికలాంగుల్లో ఎంతోమంది నిరుపేద కుటుంబంలో కొట్టుమిట్టాడుతున్నారని వారిని ఆదరించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. వికలాంగులకు ప్రభుత్వం అన్ని విధాల రాయితీలు కల్పించి ముందుకు తీసుకుపవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

చాంపియన్ ఆర్టిలరీ సెంటర్

ఫైనల్లో రెజిమెంట్‌పై విజయం

జీహెచ్ఎంసీ వార్షిక బాస్కెట్ బాల్ చాంపియన్‌షిప్

హైదరాబాద్ క్రీడా ప్రతినిధి: జీహెచ్ఎంసీ వార్షిక బాస్కెట్ బాల్ చాంపియన్‌షిప్‌లో ఆర్టిలరీ సెంటర్ జట్టు చాంపియన్‌గా నిలిచింది. శనివారం జరిగిన ఫైనల్స్‌లో మెడ్ రెజిమెంట్ జటును ఓడించింది. చాదర్ ఘాట్‌లోని విక్టరీ ప్లే గ్రౌండ్‌లో జరిగిన ఫైనల్లో ఆర్టిలరీ జట్టు 68–62 తేడాతో మెడ్ రెజిమెంట్ జట్టుపై విజయం సాధించింది. మ్యాచ్ ఆరంభం నుంచే ఇరు జట్లు హోరాహోరీగా ఆడాయి. నువ్వా–నేనా అన్నట్టు సాగిన ఈ మ్యాచ్‌లో చివరికి ఆధిక్యం కాపాడుకున్న అర్టిలరీ సెంటర్ విజేతగా నిలిచింది.

విజేత జట్టులో రాజేశ్, అనికేత్ చెరో 21 పాయింట్లు చేశారు. కర్ణాకర్–9 పాయింట్లు సాధించాడు. మెడ్ రెజిమెంట్ జట్టులో అక్షద్–24, అరున్ ప్రసాద్–10, జై వీర్–09 పాయింట్లు చేశారు. శనివారం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎమ్. మమత గుప్త (గన్‌ఫౌండ్రి డివిజన్ కార్పోరేటర్), అద్వేత్ కుమార్ సింగ్ (ఐఏఎస్, స్పోర్ట్స్ అడిషనల్ కమిషనర్), కె. శశికిరణాచారి (జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ డైరెక్టర్), జి. ఉమేశ్ (అసిస్టేంట్ డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ సెంట్రల్ జోన్), నోర్మన్ ఇసాక్ (తెలంగాణ బాస్కెట్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరి), డా. ప్రేమ్‌రాజ్, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.



కెప్టెన్ ఇషాన్ నాగ్ విధ్వంసం

- 14 పరుగులకే కుప్పకూలిన చెన్నై
- హైదరాబాద్‌కు భారీ విజయం
- ఆల్ ఇండియా సబ్‌జూనియర్ నేషనల్ క్రికెట్ లీగ్



బెంగళూరు: హైదరాబాద్ కెప్టెన్ ఇషాన్ నాగ్ విధ్వాంసక బౌలింగ్ చేయడంతో ఇక్కడ క్రికెట్ ఫిడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఆల్ ఇండియా సబ్ జూనియర్ జాతీయ లీగ్ క్రికెట్ చాంపియన్‌షిప్ టి20 మ్యాచ్‌లో హైదరాబాద్ 9 వికెట్లతో చెన్నైపై భారీ విజయాన్ని సాధించింది. హైదరాబాద్ బౌలర్ ఇషాన్ నాగ్ (3.2–2–7–6) విధ్వాంసక బౌలింగ్‌తో చెలరేగడంతో మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై కేవలం 14 పరుగులకే కుప్పకూలింది. అనంతరం బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని సునాయసంగా ఛేదించింది. విజయంలో కీలక పాత్ర పోషించిన హైదరాబాద్ కెప్టెన్ ఇషాన్ నాగ్‌కు మ్యాన్ ఆఫ్ దా మ్యాచ్ అవార్డు లభించింది. బెంగళూరులో శనివారం జరిగిన టి20 మ్యాచ్‌లో మొదట చెన్నై జట్టు బ్యాటింగ్‌కు దిగింది. మ్యాచ్ ఆరంభంనుంచే హైదరాబాద్ కెప్టెన్ ఇషాన్ నాగ్ ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌ను హడలెత్తించాడు. ఇషాన్ విజృంభించి బౌలింగ్ చేయడంతో చెన్నై బ్యాట్స్‌మెన్ టపటప వికెట్లు చేజార్చుకున్నారు. దీంతో చెన్నై జట్టు (6.2 ఓవర్ల)లోనే కేవలం 14 పరుగులకే కుప్పకూలిపోయింది. విధ్వంసక బౌలింగ్ చేసిన ఇషాన్ నాగ్ 3.2 ఓవర్లలో కేవలం 7 పరుగులు మాత్రమే ఇచ్చి 6 వికెట్లు పడగొట్టాడు. మరోవైపు అయూష్ కూడా 7 పరుగులకే మూడు వికెట్లు తీసి తనవంతు పాత్ర పోషించాడు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన హైదరాబాద్ (1.5 ఓవర్లలోనే) 15/1 పరుగులు చేసింది. దీంతో హైదరాబాద్ 9 వికెట్లతో భారీ విజయాన్ని దక్కించుకుంది. జి. శ్రవణ్ 14 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు.

సైక్లింగ్ టీమ్ కెప్టెన్‌గా అకాశ్

జాతీయ సైక్లింగ్ చాంపియన్‌షిప్‌కు

తెలంగాణ నుంచి 25 మంది ఎంపిక

హైదరాబాద్ క్రీడా ప్రతినిధి: జాతీయ చాంపియన్‌షిప్ కోసం తెలంగాణ నుంచి 25 మంది సైక్లిస్ట్‌లను శనివారం ఎంపిక చేశారు. తెలంగాణ టీమ్ కెప్టెన్‌గా కె. అకాశ్ (ఉస్మానియా యూనివర్శిటి)ను నియమించారు. ఈ టోర్నీ సీనియర్, జూనియర్, సబ్ జూనియర్ మూడు విభాగాల్లో జరుగబోతుంది. న్యూఢిల్లీ వేధికగా జనవరి 2 నుంచి 6 వరకు ఈ చాంపియన్‌షిప్ జరుగుతుంది.

ఎంపికైన వారి వివరాలు: కె . అకాశ్ (కెప్టెన్), సోను గుప్త, ఎ. రాజ్ కుమార్, బి. ముగేశ్, కె. అనిరుధ్, ఎమ్. తనిష్క్, వి. శైలేంద్రనాథ్, టి. అఖిల్, కౌశిక్ రెడ్డి, వై. నాగేందర్, ఎమ్. దామోదర్, పి. అరవింద్ స్వామి, కె. ప్రణయ్, ఎ. అరుణ్, బి. మహేశ్, కె. సాయిరామ్, శ్రీనివాస్, జె. రాకేశ్, టి. సాయి తరుణ్, వి. ఉదయ్ కుమార్, సీహెచ్. రణదీర్, జె. ప్రణయ్, మొహ్మద్ సమీర్, కె. శ్రీరామ్ నాయక్, పాండు.

సీనియర్ మేనేజర్: ఎన్. రమేశ్ బాబు, సీనియర్ కోచ్: విజయ భాస్కర్ రెడ్డి, జూనియర్ మేనేజర్: రత్నాకర్, జూనియర్ కోచ్: ఎ. క్రిష్ణ యాదవ్, టీమ్ టెక్నీషియన్: భార్గవ్.



తెలంగాణ టి20 జట్ల ఖరారు

హైదరాబాద్ క్రీడా ప్రతినిధి: తెలంగాణ టి20 క్రికెట్ లీగ్ కోసం శనివారం హెచ్‌సీఏ ఆధ్వర్యంలో ఓపెన్ సెలెక్షన్స్ జరుగాయి. ఈ ఓపెన్ సెలెక్షన్స్‌లో తెలంగాణ నుంచి రంగారెడ్డి, మెడ్చల్, వికారాబాద్ జిల్లాల క్రీడాకారులను అహ్వానించారు. అయితే శనివారం భారీ సంఖ్యలో క్రీడాకారులు ఈ సెలెక్షన్స్‌కు హాజరయ్యారు. డాక్యుమెంటేషన్ విధానం సరిగా లేక పోవడం కారణంగా ఉదయం 8:00 గంటలకు ప్రారంభం కావలసిన సెలెక్షన్స్ 11:30 వరకు కూడా ఆరంభం కాలేదు. క్రికెట్‌పై ఆసక్తితో వచ్చిన కొందరు నిరాశ చెందారు. ఆహారం, నీళ్లు అందుబాటులో లేకపోవడంతో వారు హెచ్‌సీఏ పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మూడు జిల్లాల నుంచి ఓపెన్ సెలెక్షన్స్ పెట్టగా రంగారెడ్డి జిల్లా నుంచి భారీ సంఖ్యలో 200పైగానే ఆటగాళ్లు వచ్చారు. వీరు డాక్యుమెంటషన్ వల్ల ఎక్కువ సేపు క్యూలోనే నిల్చొని ఉండాల్సి వచ్చింది. ఒకవైపు అహారం లేక, మరోవైపు 3,4 గంటలు లైన్‌లో నిలబడి అలసిపోయారు. చివర్లో మధ్యాహ్నం 12 గంటల సమయంలో డాక్యుమెంటేషన్ ముగిసింది. అనంతరం రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులకు ఒకొక్కరికి 3,4 బంతులు ఆడే అవకాశం మాత్రమే కల్పించారు.



అందులో మంచి ప్రదర్శన కనబర్చిన వారిని ఈ మూడు జట్లకు ఎంపిక చేస్తామని హెచ్‌సీఏ అధికారులు తెలిపారు. ఒకొక్క జట్టు నుంచి 15 మందిని ఎంపిక చేస్తామని చెప్పారు. మొత్తం మూడు జట్లకు కలిపి 45 మందిని ఎంపిక చేసి వారి వివరాలను తెలుపుతామని వారు చెప్పారు. కానీ రాత్రి 9–30 గంటల వరకు హెచ్‌సీఏ నుంచి ఎటువంటి సమాచారం రాలేదు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్, అధికారులు

అమీర్‌పేట,డిసెంబర్ 30 మనం న్యూస్: సనత్ నగర్ డివిజన్ లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి జిఎచ్ఎంసి అధికారులకు సూచించారు . డివిజన్ లోని ఉదయభారతి కమ్యూనిటీ హాల్ లో శనివారం జిఎచ్ఎంసి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో అభివృద్ధి పనుల పై అధికారులతో కార్పొరేటర్ చర్చించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్లు ,డ్రైనేజీ,వాటర్, పార్కులకు సంబంధించిన పనులను అధికారుల పర్యవేక్షణలో నిర్వహించాలని ఆదేశించారు. వాటిని త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పెండింగ్ లో ఉన్న పనులను గుర్తించి పనులు ప్రారంభిం చాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా రోడ్ల పై చెత్త వేయకుండా చెత్తకుండీలను ఏర్పాటుచేయాలని, తడి పొడి చెత్త పై ఆటో రిక్షా కార్మికులకు ,ప్రజలకు శానిటేషన్ సిబ్బంది అవగాహనా కల్పించాలని అన్నారు. వార్డ్ సభ్యులు డివిజన్ లోని కాలనీలు, బస్తీల్లో పర్యటించాలని తెలిపారు. ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను తెలుసుకోవడమే కాకుండా వాటిని పరిష్కరించేం దుకు కృషి చేయాలన్నారు .ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ ,డిజిఎం శ్రీనివాస్ ఏఈ కరుణాకర్ ,లతోపాటు పలువురు అధికారులు ,టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

న్యూఇయర్‌కు యువత దూరంగా ఉండాలి

అమీర్‌పేట, డిసెంబరు 30, మనం న్యూస్: న్యూఇయర్ వేడుకలకు యువత దూరంగా ఉండాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుల తాళ్ళ రవీందర్ గౌడ్ పిలుపునిచ్చారు. సనత్నగర్లో బిజెవైఎం నగర ఉపాధ్యక్షులు ఆకుల మహేశ్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగు సంప్రదాయం ప్రకారం ఉగాది మన నూతన సంవత్సరమని రవీందర్ గౌడ్ తెలిపారు. మద్యం తాగి అర్థరాత్రి చిందులు వేసే పాశ్చాత్య ధోరణులకు యువత దూరంగా ఉండాలని కోరారు. మన సంస్క ృతిని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని రవీందర్ అభిప్రాయపడ్డారు. విదేశీ మోజులో పడి యువతి, యువకులు అనాగరిక వైపు మొగ్గు చూపొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు లింగంపల్లి నర్సింగరావు, మాజీ కార్పొరేటర్ కంజర్ల శ్రీనివాస్ యాదవ్, బిజెపి నగర కార్యవర్గ సభ్యులు ఆకురి శ్రీనివాసరావు, మైనారిటీ మోర్చా నగర కార్యదర్శి కర్రె భాస్కర్, బిజెపి ఎస్సీ మోర్చా సనత్నగర్ అధ్యక్షుడు వై.శ్రీనివాసరావు, నాయకులు కృష్ణచైతన్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు తాళ్ళ రవీందర్ గౌడ్

కార్యకర్త కుటుంబానికి మర్రి అండ



చెక్కును అందజేస్తున్న మర్రి శశిధర్ రెడ్డి

అమీర్‌పేట, డిసెంబరు 30, మనం న్యూస్ : సనత్నగర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కె.సురేశ్ ఈ ఏడాది మృతిచెందాడు. అతడి కుటుంబం సనత్నగర్లోని నెహ్రూపార్కు ప్రాంతం లో నివాసం ఉంటోంది.. సురేశ్ కూతురు స్థానిక సెయింట్ థెరిస్సా పాఠశాలలో 6వ తరగతి చదువుతోం ది. పాఠశాల ఫీజును కట్టడం ఇబ్బం దికరంగా మారడంతో సురేశ్ భార్య సమస్యను మాజీ కేంద్ర మంత్రి మర్రి శశిధర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళిం ది. దీని పై స్పందించిన ఆయన ఏడాది పాటు ఫీజును చెల్లించేందుకు ముందుకొచ్చారు. ఈ మేరకు బేగంపే టలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో సురేశ్ భార్యకు మర్రి చెక్కును అందజేశారు. సురేశ్ కూతురు పూర్తి సహాయసహకారాలు అందజేస్తానని మర్రి హామీనిచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ ఆయూభ్ ఖాన్, జితేందర్ శుక్లా, విజయ, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం



వివరాలను తెలుసుకుంటున్న కార్పొరేటర్

అమీర్‌పేట, డిసెంబరు 30, మనం న్యూస్ : బల్కంపేటలోని ఉజ్జయిని మహంకాళి ఆలయం పక్క వీధిలో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని అమీర్పేట డివిజన్ కార్పొరేటర్ నామన శేషుకుమారి అన్నారు. స్థానికుల ఫిర్యాదు మేర కు శనివారం ఆమె డ్రైనేజీ సమ స్య నెలకొన్న ప్రాంతంలో పర్యటిం చారు. ఈ సందర్భంగా స్థానికులు సమస్య తీవ్రతను కార్పొరేటర్కు వివరించారు. దాని పై స్పందించిన కార్పొరేటర్ జలమండలి ఉన్నతాధికారులతో చర్చించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపు తామని వారికి హమీనిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గుడిగె సత్యనారాయణ యాదవ్, సర్దార్ సురేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధికి కేంద్రం ప్రోత్సాహం



కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి

అమీర్‌పేట, డిసెంబరు 30, మనం న్యూస్ : యవత, నిరు ద్యోగులు స్వయం ఉపాధి పొందే ందుకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సా హాన్ని ఇస్తుందని ఖైరతాబాద్ ఎ మ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి అన్నారు. హిమాయత్నగర్లోని శ్రీనివాస కాంప్లెక్స్లో ఏర్పాటు చేసి న ఓ రెస్టారెంట్ను శనివారం ఆయ న ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముద్ర, స్టాండప్ ఇండియా, ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజనా వంటి వివిధ పథకాలను యువత, నిరుద్యోగుల కోసం అమలుపరుస్తుందన్నారు. వాటిని సద్వినియోగపరచుకొని స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, రెస్టారెంట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

మురుగునీరు కలవకుండా చర్యలు తీసుకోవాలి



సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

అమీర్‌పేట, డిసెంబరు 30, మనం న్యూస్ : షేక్పేట డివిజన్ ఎర్రగుంట చెరువులో మురుగు నీరు కలవకుండా చర్యలు తీసుకోవాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ జలమండలి అధికారులను ఆదేశించారు. డివిజన్ వాసులు సమస్యను కొద్ది రోజుల క్రితం ఎమ్మెల్యే మాగంటి దృష్టికి తీసుకెళ్ళారు. వారి ఫిర్యాదు పై స్పందించిన ఎమ్మెల్యే శనివారం డివిజన్లో పర్యటించి సమస్యను తెలుసుకున్నారు. అనంతరం జలమండలి, రెవెన్యూ అధికారులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. చెరువులో మురుగు నీరు కలకుం డా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అంతేకాకుం డా పర్యటన సందర్భంగా స్థానికులు లేవనెత్తిన సమస్యలను కూడా పరిష్క రించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం స్వామి, డీజీఎం జవహర్ అలీ, జిహెచ్ఎంసి డీఎం సీ సత్యనారాయణ, ఈఈ చిన్నా రెడ్డి, డీఈ హరేరా మ, ఏఎంహెచ్ఓ రవికాంత్, ఏఈ శానిటేషన్ భాస్కర్, డిప్యూటీ తహశీ ల్దార్ సుధాకర్, వీఆర్ ఓ రాజు, టిఆర్ ఎస్ నాయకులు చెర్క మహేశ్, ఖాజా నిజాం, జమీల్, నర్సింగ్రావు, సబితా తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ మేయర్, ఎమ్మెల్యేలు

అమీర్‌పేట, డిసెంబరు 30, మనం న్యూస్: బోరబండ డివిజన్ సైట్-5లో 22 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. నగర డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌లు శనివారం రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు కృష్ణ చైతన్య, రావూఫ్, టిఆర్ఎస్ నాయకులు కృష్ణ మోహన్, ముత్యాలు, డివిజన్ వార్డు సభ్యులు, ఏరియా వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఆర్‌నగర్‌లోని ఓ ప్రైవేటు పాఠశాలలో న్యూఇయర్ వేడుకలను పురస్కరించుకొని శనివారం విద్యార్థులు ఫుడ్ ఫెస్టివల్‌ని నిర్వహించారు. వేడుకలకు అమీర్‌పేట కార్పొరేటర్ నామన శేషుకుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు చేసిన వంటకాల రుచిని చూసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ ఎస్ నాయకులు గుడిగె సత్యనారాయణ యాదవ్, గొలుసుల సత్యనారాయణ, శ్రీనివాస్ యాదవ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అమీర్‌పేట, మనం న్యూస్

సందర్శకులను ఆకట్టుకుంటున్న ఆల్ ఇండియా క్రాఫ్ట్ మేళా

మాదాపూర్, డిసెంబర్ 30, మనం న్యూస్ : శిల్పారామంలో ఏర్పాటు చేసిన ఆల్ ఇండి యా క్రాఫ్ట్ మేళా ద్విగిజయంగా కొనసాగుతుంది. దేశంలోని చేనేత, హస్తకళల ఉత్పత్తులను ప్రోత్సహించాలని ఈ మేళలో నిర్వాహకులు 550 స్టాల్స్‌లో దేశంలోని చేనేత, హస్తకళ ఉత్పత్తులను సందర్శకులకు అందుబాటులో ఉంచడంతో నిత్యం సందర్శకుల రద్దీ పెరుగుతూనే ఉంది. ప్రతిరోజు సాయంత్రం సందర్శకులతో కిటకిట లాడుతుంది. శనివారం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా బెంగళూరు ప్రముఖ భరతనాట్య కళాకా రిణి శ్రీమతి శృతి శిష్య బృందం చేసిన భరతనాట్య ప్రదర్శన, సరస్వతి సొసైటీ ఫర్ మ్యూజిక్, డాన్స్ కెనడా వేదాం తం వెంకటాచలపతి బృందంచే మాలిని కూచిపూడి నృత్య రూపకం సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంది.






శిల్పారామం మేళాలో నిర్వాహకులు ఏర్పాటు చేసిన స్టాళ్లు, నృత్యాలు చేస్తున్న కళాకారులు



జీహెచ్ఎంసీలో చీఫ్ మెడికల్ అధికారిగా పదవీవిరమణ పొందిన డా.గణేష్‌ను ఘనంగా సన్మానించిన జీహెచ్ఎంసీ కమిషనర్ డా.బి.జనార్ధన్‌రెడ్డి



శ్రీ వాసవీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాస కల్యాణ మహోత్సవం అమీర్‌పేట్ బల్కంపేట ఎమ్‌సిహెచ్ గ్రౌండ్‌లో జరిగింది.



మహిళలపై జరిగే అత్యాచారాలను ఆపాలంటూ బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ డా.బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద మౌన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి దత్తాత్రేయ, ఎమ్మెల్యే రాంచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ రాంచందర్ రావు, మహిళ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తిపన్ను చెల్లింపునకు నేడు తుది గడువు

హైదరాబాద్, డిసెంబర్ 30, మనం న్యూస్ : ప్రస్తుత ఆర్థిక సంవ త్సరం ఆస్తిపన్ను చెల్లించడానికి వీలుగా ఆదివారం 31వ తేదీన జీహెచ్ఎంసీలోని అన్ని సిటీజన్ సర్వీస్ కేంద్రాలు యథావిధిగా పని చేస్తాయని జీహెచ్ఎంసీ కమిషనర్ డా.బి.జనార్ధన్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుత సంవత్సర అర్ధ సంవత్సర ఆస్తిపన్ను చెల్లించడానికి 31వ తేదీతో గడువు ముగు స్తుందని, జనవరి 1వ తేదీ నుండి ఆస్తిపన్ను మొత్తం పై రెండు శాతం జరిమానా విధించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఆస్తిపన్ను చెల్లించడానికి గాను ఆదివారం సిటీజన్ సర్వీస్ సెంటర్లన్నీ తెరుస్తున్నం దున అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆస్తిపన్ను చెల్లించాలని నగర వాసులకు విజ్ఞప్తి చేశారు.

బోరబండలో చిన్నారుల ప్లేగ్రౌండ్ ప్రారంభం



హైదరాబాద్, డిసెంబర్ 30, మనం న్యూస్ : బాలలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్లేగ్రౌండును డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ జూబి ్లహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్‌తో కలిసి బోరబండలో ప్రారంభించారు. ప్రత్యేకంగా బాలల కు ప్లే గ్రౌండును ఏర్పాటు చేయడం నగర ంలో ఇదే మొదటిసారి అని ఈ పార్కు ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ మేయర్ ఫసియుద్దీన్ తెలిపారు. రూ. 9.50లక్షల వ్యయంతో నిర్మించిన ఈ చిల్డ్రన్స్ పార్కులో చిన్న పిల్లలకు ఆకర్షనీయ ్మైన క్రీడా వస్తువులను ఏర్పాటు చేశారు.